ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 15, జూన్ 2025 16 పేజీలు



16వ పేజీలో...

# రైతు నేస్తం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



# యాప్‌లతో.. ఉక్కిరిబిక్కిరి

భారమైన యాప్ నమోదు
మొహం చాటేస్తున్న పంచాయతీ కార్యదర్శులు
పారిశుద్ధ్య పనుల వివరాల నమోదుతో సమయం వృథా
మరో యాప్‌తో కార్యదర్శుల పరేషాన్
గ్రామపంచాయతీ ట్రాక్టర్లకు జిపిఎస్ ట్యాగ్‌ల ఏర్పాటు
ఆదేశాలు జారీ చేసిన ఉన్నతాధికారులు
ప్రక్రియ పూర్తి కి అధికారుల చర్యలు

ప్రభాతవార్త, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి
సర్పంచులు లేకపోవడంతో గ్రామాల్లో సమస్యల పరిష్కారంలో ప్రత్యేక అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శి ప్రధాన భూమిక వహిస్తున్నారు. అందుబాటులో పంచాయతీ కార్యదర్శులు ఉండటంతో వారిపై తీవ్రమైన ఒత్తిడి పెరుగుతుంది. సర్పంచులు ఉంటే అంతగా పని ఒత్తిడి కార్యదర్శులపై ఉండదు. 18 మాసాలుగా కార్యదర్శులు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదు. గ్రామంలో ముందుగా ఏ సమస్య వచ్చినా ముందుగా



2వ పేజీలో...



16వ పేజీలో...

# విత్తన చట్టం రూపకల్పనకు సలహాలు అందించాలి

రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి
కలెక్టరేట్‌లో విత్తన చట్టం ముసాయిదా బిల్లుపై కమిటీ సమావేశాన్ని నిర్వహించిన చైర్మన్

ఖమ్మం, జూన్ 14, ప్రభాత వార్త :
రైతులకు మేలు చేసే కోణంలో విత్తన చట్టం రూపకల్పనకు సలహాలు అందించాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్,

అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ
సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న
వార్త 29వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి హార్ధిక
శుభాకాంక్షలు
బార్ అసోసియేషన్ ఇల్లందు

వన మహోత్సవంలో భాగంగా ప్రతీ ఒక్కరూ పాల్గొని

# "ప్రతీ అడుగు పచ్చదనం" చేయాలి

- 45 లక్షల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలి
- నీటి బిందువు జలసింధువు" కార్యక్రమంలో 60 చెరువుల నిర్మాణం పూర్తి
- అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల సమావేశంలో సింగరేణి సీ ఎం డీ బలరాం


8వ పేజీలో...

అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ
సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న
వార్త 29వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి హార్ధిక
శుభాకాంక్షలు
ఇల్లందు మండల కార్యదర్శుల సంఘం

## యాప్‌లతో ఉక్కిరిబిక్కిరి

**(మొదటి పేజీ తరువాయి..)**

అందుబాటులో ఉన్న పంచాయతీ కార్యదర్శిని అడగడం సర్వసాధారణమైంది. 2024 జనవరి 31న సర్పంచుల పదవీ కాలము ముగిసింది. ఫిబ్రవరి 2 నుండి గ్రామపంచాయతీలన్నీ ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్ళాయి. ప్రభుత్వం నుండి నిధులు రాక కార్యదర్శులు సొంత ఖర్చులు పెట్టి గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికీ కార్యదర్శులు గ్రామాల్లో రోజు ఎన్నో పనులు నిర్వహిస్తూ పర్యవేక్షిస్తున్నారు. ప్రతి పనిని యాప్‌లలో నమోదు చేస్తున్నారు. వివరాలను యాప్ లలో నమోదు చేయడం తోనే సమయం సరిపోతుంది. తిరిగి ప్రభుత్వము పారిశుద్ధ్య పనులకు సంబంధించి డి ఎస్ ఆర్ యాప్ ప్రవేశపెట్టి వివరాలు నమోదు చేయాలని ఆదేశించడంతో పంచాయతీ కార్యదర్శులు నానా అవస్థలు పడుతున్నారు. ఉన్న యాప్ లతోనే ఉక్కిరి బిక్కిరి అవుతున్న క్రమంలో మరో యాప్ ప్రవేశపెట్టి పారిశుద్ధ్య పనులు నమోదు చేయాలంటే తమ వల్ల కాదని మొహం చాటేస్తున్నారు. గ్రామాల్లో పనులు తలకు మించిన భారంగా తయారయ్యాయి. ఇప్పటికే ప్రతిరోజు నివేదికలు యాప్స్ లో నమోదు చేస్తున్నారు. కొత్తగా పారిశుద్ధ్య పనులకు సంబంధించి డి ఎస్ ఆర్ యాప్ నమోదు చేసేందుకు ఎక్కువ శాతం మంది కార్యదర్శులు పట్టించుకోవడం లేదు. ఔట్సోర్సింగ్ ప్రాతిపదికపై పనిచేస్తున్న కార్యదర్శులు మాత్రమే ఈ యాప్ లో పారిశుధ్య పనులు నమోదు చేస్తున్నట్లు తెలుస్తుంది. మిగిలినవారు విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ శాతం మంది డిఎస్ఆర్ యాప్ లో పారిశుద్ధ్య పనులకు సంబంధించి వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయడం లేదు. గత నెల 24న డిఎస్ఆర్ యాప్ లో పార్శిషన్ నివేదికను రోజువారీగా నమోదు చేయాలని కొత్తగా మార్గదర్శకాలు విడుదల చేశారు. సెలవు రోజుల్లో కూడా పనిచేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఉన్న పనులతోనే సమయం సరిపోక నానా అవస్థలు పడుతుంటే కొత్త యాప్ను ప్రవేశపెట్టి వివిధ రకాల పనులు నమోదు చేయాలంటే తలకు మించిన భారంగా పరిణమించిందని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాలకు సంబంధించి నివేదికలను కూడా ఎప్పటికప్పుడు ఉన్నత అధికారులకు పంపుతున్నారు. ఒకవైపు ఉన్న యాప్ లలో వివరాల నమోదు మరోవైపు నివేదికలు పంపడం ఇబ్బందిగా మారిన తరుణంలో కొత్త యాప్ ప్రవేశపెట్టి పారిశుధ్య పనులు నమోదు చేయాలని ఆదేశించడం ఎంత మేరకు సమంజసమని పలువురు కార్యదర్శులు ప్రశ్నిస్తున్నారు. డి ఎస్ ఆర్ యాప్ లో ప్రతిరోజు గ్రామాల్లో ఎన్ని గృహాల నుండి చెత్త సేకరిస్తున్నారు నమోదు చేయాలి. అంతేకాకుండా తడి, పొడి చెత్త ఎంత పరిమాణంలో సేకరించారనేది పొందుపరచాలి. ప్రతి ఇంటికి సంబంధించి చెత్త వివరాలు నమోదు చేయాలంటే ఎంత సమయం పడుతుందో అర్థమవుతుంది. ఇదే పని చేసుకుంటూ వెళ్తే మిగిలిన పనులు ముందుకు ఎలా వెళ్తాయని కార్యదర్శులు అంటున్నారు. ప్రస్తుతము గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఓటరు జాబితా సర్వే, ఇందిరమ్మ గృహాలు, ఆహార భద్రత కార్డులు, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాలకు సంబంధించి వివరాలను 10 రకాల యాప్ లలో నమోదు చేస్తున్నారు. ఈ క్రమంలో పారిశుద్ధ్య పనులకు సంబంధించి మరో యాప్ ప్రవేశపెట్టి తమకు పని భారం పెంచుతున్నారన్నారు. ఇది ఇలా ఉండగా గ్రామాల్లో డంపింగ్ యార్డ్ పల్లె ప్రకృతి వనం స్మశాన వాటికల ఫోటోలు తీసి యాప్ లలో అప్లోడ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రోజు నిర్వహించాల్సిన పనులకు ఆటంకం కలుగుతుంది. ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ యాప్ ను ప్రభుత్వము ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఆయా పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులకు పని భారము పెరిగింది. గ్రామపంచాయతీలకు జూలైలో ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నెలలో నోటిఫికేషన్ జారీ చేసి జూలై నెలాఖరు నాటికి గ్రామ పంచాయతీల ఎన్నికలు నిర్వహిస్తామని ఈ మేరకు ప్రభుత్వము కసరత్తు చేస్తుందని ఆమె తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు నిలిచిపోతున్నాయని తద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం ఇబ్బందిగా మారడంతో జూలైలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము సన్నాహాలు చేస్తుంది. ఎన్నికల జరుగుతే ప్రత్యేక అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు ఇబ్బందులు తొలగనున్నాయి. ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము సిద్ధమవుతుంది. ఇది ఇలా ఉండగా గ్రామాల్లో గ్రామ పంచాయతీకి సంబంధించి ట్రాక్టర్లను వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో గ్రామపంచాయతీ ట్రాక్టర్లను సక్రమంగా ఉపయోగించేలా ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ప్రతి ట్రాక్టర్ కు జిపిఎస్ ట్యాగ్ లు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేసింది. జిపిఎస్ ట్యాగ్ తో ట్రాక్టర్ ఏ పరిసరాల్లో ఉంది ఎంత దూరం ప్రయాణించింది తదితర వివరాలను ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు అవుతాయి. అందుకే ప్రభుత్వము ప్రతి ట్రాక్టర్కు ఒక జిపిఎస్ ట్యాగ్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించి నిధులు విడుదల చేసింది. గ్రామాల్లో రాజకీయ ఒత్తిడికి తలకి ట్రాక్టర్లను పలు రకాల పనులకు ఉపయోగిస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వము నిర్ణయం తీసుకుంది. గ్రామపంచాయతీ ట్యాంకర్స్ ను కూడా కొందరు కాంట్రాక్టర్లు ఉపయోగించుకుంటున్నారు. ఈ క్రమంలో పారదర్శకంగా ఉండేందుకుగాను ట్యాగ్ లు ఏర్పాటు చేశారు. ఒక్కొక్క జిపిఎస్ ట్యాగ్ ఖరీదు 7వేల రూపాయలు. ఉన్నతాధికారులు ట్యాగ్ ల ఏర్పాటు ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని ఆదేశించటంతో రెండు వారాల్లో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ట్రాక్టర్లకు జిపిఎస్ ట్యాగ్ ల ఏర్పాటు ఎంతో ప్రయోజనాన్ని కల్పించనుంది.

# ఆ వార్త ప్రచురణ నేపథ్యం సమాచార లోపమే

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త**

ఈ మధ్య మా పత్రికలో ప్రచురితమైన ఓ వార్తకు మూలం కేవలం సమాచార లోపమే. జూన్ రెండో తేదీన కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కన్నీళ్లేనా అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీంతో సంబంధిత యాజమాన్యం స్పందించి ప్రభావార్తకు పూర్తి సమాచారం ఇచ్చారు. రూరల్ మండలం మద్దులపల్లి సర్వే నెంబర్ 145లో గల ఐదెకరాల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటూ కొందరు కు తప్పుడు సమాచారం అందించినందువల్ల మాత్రమే ఈ వార్త ఇవ్వబడింది. భూ యజమాని చందుర్తి కృష్ణవేణి తన మనువడు భువనతేజకు ఓ విల్ ఎక్జిక్యూట్ చేశారని ఇది అమలై సదరు తేజకు ఆస్తి సంక్రమించిందని అయితే కృష్ణవేణి కుమార్తెలు మాత్రం ఇదే ఆస్తిపై వారసత్వ హక్కులు కోరేందుకు యత్నించగా వీలునామా ద్వారా ఆస్తి పొందబడిన తేజ ఈ షెడ్యూల్‌ను కోర్టులో దావా వేసినట్లు సంబంధిత బాధ్యులు ప్రభాతవార్తకు వివరించారు. అక్రమ రిజిస్ట్రేషన్ అనే పదాన్ని మేము సమాచార లోపం కారణంగానే వాడినందుకు చింతిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఎలాంటి ప్రమేయం లేదని తేటతెల్లం అయింది. గౌరవ న్యాయస్థానం పరిధిలోని ఏ విషయాన్నీ పార్టీలు లేదా సమస్త పౌరులు గౌరవించితీరాలని అనే సూత్రానికి అంతా కట్టుబడి ఉండాల్సిందే.

## ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని సీపీఎం, సీపీఐ ర్యాలీ

***జనగామ టౌన్, జూన్ 14 ప్రభాతవార్త :***



కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల ఏరివేతకు చేపట్టిన ఆపరేషన్ కగార్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరిపి అమాయకులను కాపాడాలని సీపీఐ, సీపీఎం నాయకులు నిరసన ర్యాలీతో డిమాండ్‌చేశారు. సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాట శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం జనగామ బస్టాండ్ ఇన్ గేట్ నుంచి వందమీటర్ల వరకు సీపీఐ, సీపీఎం నాయకులు, కార్యకర్తలు జెండాలు, బ్యానర్లు పట్టుకొని ర్యాలీగా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియచేశారు. ఈసందర్భంగా టీపీటీఎఫ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ మావోయిస్టులు వారు ఆస్తులు, డబ్బులు కావాలని పోరాటం చేయడంలేదుకదా అని, ప్రజలకు సామాజిక న్యాయం కావాలని పనిచేస్తున్నారని, కానీ బీజేపీ పార్టీ మాత్రం మార్చి 31వరకు మావోయిస్టు రహిత భారత్‌గా ప్రకటిస్తామని చెబుతుందన్నారు. మోడీని ప్రపంచంలో ఎవరు గుర్తించడంలేదని, ట్రంప్‌కూడా మోడీని నమ్మే పరిస్థితి లేదన్నారు. దేశ ఖనిజ సంపద నలబైశాతం చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఉన్నాయని, కానీ ఆదివాసుల అనుమతులు లేకుండా అక్కడ ఒక్కపుల్లకూడా తీయడానికి అవకాశం లేదని, అడవుల్లో ఆదవాసులు లేకుండా వారికి మద్దతు ఇస్తున్న మావోయిస్టులు లేకుండా మోడీ ప్రయత్నం చేస్తున్నారన్నారు. అనేక ఈశాన్యరాష్ట్రాలలో చర్చలు జరిగాయని, కానీ బీజేపీ మనువాద, కార్పోరేట్ విధానాలతో ఎలాంటి చర్చలు లేవు అనడం సరైందికాదన్నారు. వెంటనే శాంతిచర్చలు జరిపి ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సాదిక్‌ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సాదిక్‌అలీ, ఏఎంసీ చైర్మన్ బనుక శివరాజ్, కేవీపీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక జిల్లా అధ్యక్షుడు కోడం కుమార్, సీఐటీయు జిల్లాప్రధాన కార్యదర్శి రాపర్తిరాజు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బానోతు ధర్మభిక్షం, సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు ఆదిసాయన్న, పాతూరి సుగుణమ్మ, సీపీఎం, సిపిఐ, కాంగ్రెస్, బీఆర్ఎస్ వామపక్షపార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పనికిరాని కాళేశ్వరం ప్రాజెక్టును రద్దు చేయాలి

**కేసీఆర్ అంటేనే కాళేశ్వరం అన్నవాళ్లు తప్పుకుంటున్నారు**

**కార్పొరేట్ శక్తుల కోసం తలసరి ఆదాయంపై కేంద్రం తప్పుడు లెక్కలు**

**కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కగార్ ఆపరేషన్**

**ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

***హనుమకొండ బ్యూరో: ప్రభాత వార్త.జూన్ 14:***

కాళేశ్వరం ప్రాజెక్టుపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట పనికిరాదని, ప్రజలపై భారం మోపే కాళేశ్వరం ప్రాజెక్టును రద్దు చేయాలని అన్నారు. దాని నిర్వహణ కోసం ఏటా వేల కోట్ల రూపాయల ప్రజల సొమ్మును ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దు అని సూచించారు. శనివారం హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్ లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. తుమ్మిడి హెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును మహారాష్ట్ర అనుమతి ఇవ్వలేదని, అందుకే కాళేశ్వరం కు మార్చామని,హరీష్ రావు అంటున్నారని, అలా అని జనాలను ముంచే ప్రాజెక్టు కడతారా అని ప్రశ్నించారు. 140మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టాలని మేము డిమాండ్ చేశామని, అక్కడ ప్రాజెక్ట నిర్మిస్తే అన్ని జిల్లాలకు సాగునీరు అందేదని చెప్పారు.



కాళేశ్వరం నిర్మించాక ఒక చుక్కనీరు అదనంగా ఇవ్వలేదని, నేడుపంటలకు వచ్చేవి ఎల్లంపల్లి నీళ్లేనని చెప్పారు.

**కృత్రిమంగా పేదలు లేని దేశంగా చూపాలని కుట్ర**

భారతదేశం ఆర్థికంగా జపాన్ ను దాటి నాల్గవ స్థానం ఆక్రమిం చిందని కేంద్ర సర్కార్ అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతుందని, కృత్రిమంగా పేదలు లేని దేశంగా చూపాలని ప్రయత్నిస్తున్నదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. అర్థికంగా దేశం అభివృద్ధి చెందితే అసమానతలు ఎందుకు పోలీ దని, ప్రజలు పేదరికంలో ఎందుకు మగ్గుతున్నారని ప్రశ్నించారు. ప్రతిరోజు రూ.280ల నుండి రూ.320లు సంపాదిస్తే పేదలు ధనవంతులుగా ఎలా మారుతారని ప్రశ్నించారు. నెలకు రూ.8వేలకు కుటుంబాన్ని ఎలా పోషించుకుంటారన్నారు. నెలకు 20వేల రూపాయల ఆదాయం ఉన్నా పేదవారుగానే పరిగణించాలని అన్నారు. బతుకుదెరువు లేకుండా అర్థాకలితో ప్రజలు జీవనం సాగిస్తున్నారని, ప్రపంచ దేశాలో ఆకలితో అలమటిస్తున్నవారిలో దేశం 101 స్థానంలో నిలిచిందని, ప్రజ లకు విద్య, వైద్యం కల్పించటంలో, కొనుగోలు శక్తిలో 124 స్థానంలో నిలిచినట్లు సూచికలు తెలుపుతున్నాయన్నారు. కేంద్రం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, వాస్తవాలను మరుగునపడేసేందుకుతప్పుడు ప్రచారం చేస్తుందని అన్నారు.

**కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కగార్**

ఆపరేషన్‌కేంద్ర ప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని, ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిస్టులను లేకుండా చేయాలని కలలు కంటున్నదని విమర్శించారు. కమ్యూనిస్టుల మృతదేహాలను చూసి కేంద్రం భయపడుతోందని, పోలీసుల కాల్పుల్లో చనిపోయిన నంబాల కేశవరావు మృతదేహాన్ని ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. మావోయిస్టులు తప్పు చేస్తే చట్టప్రకారం కేసులు పెట్టాలని, 2026 మార్చి నాటికి మావోయిస్టు లను అంతం చేస్తామని చెప్పడం ఒక ఫ్యూడల్, గూండా, ఫాసిస్ట్ పాలనకు నిదర్శనం అని అన్నారు. మావోయిస్టులు లొంగిపోతామన్నా, చర్చలకు సిద్ధం అని ప్రకటించినా హతమార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, కానీ ఒక్క నంబాల కేశవరావును చంపితే దేశంలో కోట్లాది మంది స్పందించారని, అదీ కమ్యూనిస్టులకు ఉన్న మానవతావాదానికి నిదర్శనం అని అన్నారు. ఈ మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలి.. దొండపాటి

*కొణిజర్ల జూన్ 14 ప్రభాత వార్త:*

నకిలీ విత్తన కంపెనీల బారిన పడకుండా విత్తన చట్టం లోపాలను సరి చేసి నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వం నుండి రైతులకు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ తెలంగాణ రాష్ట్రరైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి తరపున ప్రభుత్వాలకు,సూచించారు ఖమ్మం కలెక్టర్ ఆఫీసులో శనివారం నాడు విత్తన బోర్డ్ సంస్థ చైర్మన్ అవినాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన విత్తన ముసాయిదా చట్టం ఏర్పాటు కోసం రైతుల అభిప్రాయాల సేకరణ సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు అనేక రకాల విత్తన కంపెనీలు పుట్టకొచ్చి గ్రామాల్లో ఆర్గనైజర్లు ఏర్పాటు చేసుకొని మొక్కజొన్న పత్తి అనేక రకాల విత్తనాల రైతుల కు కుఇచ్చి రైతులనుమోసం



చేస్తున్న విత్తన కంపెనీ యజమానులపై దాన్ని ప్రోత్సహించే వారిపై పిడి కేసులు పెట్టి జైలుకు పంపించే విధంగా విత్తన చట్టరూప కల్పన జరగాలని వారు అభిప్రాయం తెలియజేశారు జిల్లాలు మండల వారీగా విత్తన గోదాములు ఏర్పాటుచేసి విత్తన డీలర్లు ప్రభుత్వ అనుమతులతోని నాణ్యమైన విత్తనాలు ఇచ్చే విధంగా చట్టంలో రూపొందించాలని వారు సూచించారు విత్తనం నష్టం జరిగిన అప్పుడు రైతుకు మేలు జరిగే విధంగా విత్తన బీమా సౌకర్యం విత్తన నష్టపరిహారం పంట నష్టపరిహారం తోపాటు రైతు మానసిక కుంగిపోయిన అందుకు రైతుకు పరిహారం అందించే విధంగా ముసాయిదాన చట్టం తయారు చేయాలని వారు తెలిపారు విత్తన చట్టం1966 ,విత్తన నిబంధనలు 1968, విత్తన నియంత్రత ఉత్తర్వులు చట్టం 1983, ఆంధ్రప్రదేశ్ పత్తి విత్తన చట్టం 2007, చట్టాలను పరిగణలో తీసుకొని విత్తన ముసాయిదా చట్టాన్ని రూపొందించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు వీరితోపాటు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని పలు సూచన చేశారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ ట్యాంకర్ లారీ

*కామేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం మద్రిగూడెం వద్దర్టీసీ బస్సు ను లారీ ట్యాంకర్ ఢీకొనడం తో లారీ డ్రైవర్ తో పాటు బస్సులో ప్రయా ణిస్తున్న 11 మంది ప్రయాణికులు గాయప డ్డారు.అందుకు సంబంధించిన వివరము లు ఎస్సై బి.సాయికుమార్ కథనం మేర కు ఇలా ఉన్నాయి.ఖమ్మం నుండి ఇల్లం దు వెళ్తున్న ఆర్టీసీ ప్రైవేట్ బస్ ను ఇల్లం దు నుండి ఖమ్మం వైపు వెళ్తున్న సిమెం ట్, యాష్ లారీ ట్యాంకర్ అతివేగం వచ్చి ఢీకొంది.దీంతో లారీ డ్రైవర్ తో



పాటు బ స్సులో ప్రయాణిస్తున్న 17 మంది ప్రయా ణికుల్లో 11 మంది గాయపడినట్లు తెలి పారు.ఈ సంఘటన వివరాలను పేర్కొం టూ బస్సు డ్రైవర్ తోట పృధ్వి స్థానిక పో లీస్ స్టేషన్లో



ఫిర్యాదు చేయగా గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి లారీని అతివేగం గా,అజాగ్రత్తగా నడిపి ప్రమాదానికి కార కుడైన లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కుమా ర్ వెల్లడించారు.

## తిరుమల ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులుగా చల్ల

*ుకామేపల్లి, జూన్ 14 ప్రభాత వార్త :*



జాస్తిపల్లి గ్రామానికి చెందిన చల్లా సాయి కుమార్ చేసిన సా మాజిక సేవ కార్యక్రమాలను గుర్తించి తిరుమల ఫౌండేషన్ చైర్మన్ తిరుమల కొండ నాగరాజు తన స్వచ్ఛంద సంస్థలో చేర్చుకోని ఫౌండేషన్ కు జిల్లా అధ్యక్షులు గా శనివారం నియమించారు.దీంతో పలు వురు సాయికుమార్ కు అభినందనలు తెలిపారు సాయి కుమార్ ఈ స్థాయి కీ చేరడానికి కారణం మంచితనం మానవత్వం.ముక్కు మొహం తెలియని వాళ్ళ కోసం ఎంతో మంది రక్తం అందక చనిపోతుంటే రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి వందలాది మందికీ ప్రాణదానం చేసిన సాయిని పలువురు నాయకులు, ప్రజలు స్నేహితులు బంధువులు ప్రశంసించడం, ప్రోత్సహించడం జరిగింది. మామూలుగా నిరంతర ప్రక్రియ,కరోనా సమయంలో ప్రతి ఇంటికి వెళ్లి కూరగాయలు,నిత్య అవసర వస్తులు పంపిణీ చేసి మనోధైర్యం కల్పిం చారు.తన చిన్న నాటి మిత్రుడు మంత్రాల సతీష్ కరెంట్ షాక్ తో మరణిస్తే వారి కుటుంబాని కి లక్ష రూపాయలు అర్థిక సహాయం చేసి ఆదుకున్న సాయి ని ఊరిలోనే కాకుండా మండలంలో అంద రూ మెచ్చుకున్నారు.

## పల్లా త్వరగా కోలుకోవాలని ప్రత్యేకపూజలు

*బచ్చన్నపేట, జూన్ 14 ప్రభాతవార్త :*

ఎర్రవల్లి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో గాయపడి సోమాజిగూడలోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కట్కూరు రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో విఎస్ఆర్నగర్ మాజీ సర్పంచ్ కోనేటి స్వామి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోనేటిస్వామి మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామికృపతో త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. జనగామ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నిత్యం పరితపించే నాయకుడు విద్యా ప్రదాత ఆరోగ్య ప్రదాత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డికి నియోజకవర్గ ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. త్వరగా కోలుకొని ప్రజల ముందుకు రావాలని భగవంతుని వేడుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు కళ్యాణం ధనంజయ్ కుమార్, కోనేటి నరేష్, శ్రీరాముల హరి, యోగిరాం, జిట్ట శ్రీకాంత్, రజినీకాంత్, నరసింహులు, భాను పాల్గొన్నారు.

## నేటి నుండిపెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాలు

*కారేపల్లి జూన్ 14ప్రభాతవార్త*



మండల కేంద్రమైన కారేపల్లి లో గల శ్రీ పెద్దమ్మ తల్లి 8వార్షికోత్సవ కార్యక్రమాలు జూన్ 15 నుంచి 18 వ తారీకు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వార్షికోత్సవాలకు సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు తురక నారాయణ మాట్లాడుతూ వార్షికోత్సవాల సందర్భంగా ప్రత్యేక హోమాలు పూజలు అన్న ప్రసాదాలు ఊరేగింపు బోనాలు ఉంటాయని తెలిపారు.అదేవిధంగా భక్తులు తమ వంతు సహకారంతో అమ్మవారి పూజా కార్యక్రమంలో భాగస్వాములు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు. వీటికి సంబంధించి పోస్టర్ పాంప్లెట్ పాంప్లెట్ ను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి ఆలయానికి తాళ్లూరు సారయ్య దంపతులు గంటను బహుకరించినట్లు తెలిపారు. వార్షికోత్సవంలో ప్రారంభంగా జూన్ 15వ తేదీన దేవాలయంలో మామిడి తోరణాల అలంకరణ, 16వ తేదీనవిఘ్నేశ్వరపూజ, పుణ్యాపాచనం, రక్షాబంధనం, అభిషేకం, కుంకుమ పూజ, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, హోమం, గణపతి, దుర్గమ్మతల్లి నవగ్రామ హోమం తోపాటు మధ్యాహ్నంమహా అన్నదానం ఉంటుందన్నారు. అదేవిధంగా 17వ తేదీన గ్రామ సేవ ఊరేగింపు, 18వ తేదీనగ్రామ భక్తులు, మహిళలచే బోనాలు సమర్పించడంతో వార్షికోత్సవ వేడుకలు ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులు సకుటుంబ సపరివారంగా విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నారు.

## నేడు ఇందిరమ్మ గృహ నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన సదస్సు

*కామేపల్లి, జూన్ 14 ప్రభాత వార్త:*

కొత్త లింగాల ధనలక్ష్మి ృ ఫంక్షన్ హాల్ లో ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అవగాహన సదస్సు,ఇండ్ల నిర్మాణ నమూ నాను ఎల్ఈడి ద్వారా ప్రదర్శింస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి శనివారం తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొంటా రని తెలిపారు.ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతి నిధులు, అనుబంధ సంఘాల నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు.

# నేరాలు-దారుణాలు

## లంకపల్లిలో త్రుటిలో తప్పిన ఘోర ప్రమాదం

## దేవాలయంలోకి దూసుకెళ్ళిన లారీ

*పెనుబల్లి, జూన్ 14, ప్రభాతవార్త*





పెనుబల్లి మండలం, లంకపల్లి గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుఝామున సత్తుపల్లి నుంచి ఖమ్మం వెళుతున్న లారీ ఆకస్మాత్తుగా రోడ్డు పక్కనే ఉన్న దేవాలయంలోకి దూసుకెళ్ళి బోల్తా పడటంతో దేవాలయం పూర్తిగా ధ్వంసమైంది. ఆ సయమంలో దేవాలయంలో గ్రామానికి చెందిన బెజవాడ చందర్రావు అనే దివ్యాంగుడు నిద్రిస్తున్నాడు. లారీ అతడిపై పడిన కానీ దివ్యాంగుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. దేవాలయం పూర్తిగా ధ్వంసమైంది. దీంతో హుటాహుటీన గ్రామస్థులు లారీ క్రింద ఇరుక్కుపోయిన అతడిని బయటకు తీశాడు. లారీ డ్రైవర్, క్లీనర్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. దివ్యాంగుడికి అంత ఘోర ప్రమాదంలో స్వల్పగాయాలతో బయటపడటంతో గ్రామస్థులు దేవుని మహిమగా చెప్పుకోవడం విశేషం.

## బాలాజీ నాయక్ కు నాయకుల నివాళి



*తల్లాడ, జూన్ 14, ప్రభాతవార్త*

బిజేపి సీనియర్ నాయకులు, గిరిజన మోర్చా జిల్లా నాయకులు తేజావత్ బాలాజీ నాయక్ దశదిన కార్యక్రమం శనివారం అంజనాపురం గ్రామంలో వారి స్వగృహంలో నిర్వహించారు. ా బిజేపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావు, గోలి మధుసూధన్రెడ్డి, చిలుకూరి రమేష్ ఆయన చిత్రపటానికి నివాళులర్పించి ఆయన పార్టీకి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులుచల్లా నాగులు, ఆపతి వెంకట రామారావు, నల్లగట్ల ప్రవీణ్కుమార్, బండారు నరేష్తో పాటు ఆయా మండలాల బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## వారాల అజయ్కు పితృవియోగం

*తల్లాడ, జూన్ 14, ప్రభాతవార్త*



తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్కు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి వారాల రామారావు (54) అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. వారాల రామారావు ఇరిగేషన్ శాఖలో లస్కర్ గా పనిచేస్తున్నారు. తెలగారం గ్రామంలో సౌమ్యుడిగా ఉండే వారాల రామారావు మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై ఆయన పార్థీవదేహానికి సందర్శించి, నివాళులర్పించి, వారాల అజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బిజెపి కార్నర్ మీటింగ్ ని విజయవంతం చేయండి

*కామేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త:*

కామేపల్లి లో ఆదివారం నిర్వ హిస్తున్న బిజెపి కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయాలని గిరిజన మోర్చా నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య శ్రీను నాయక్, మండల పార్టీ అధ్యక్షులుజర్పల రామారావు, మండల ప్రధాన కార్యదర్శి జర్పల కృష్ణ శనివారం కోరారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వ హాయంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చాటుతూ కార్నర్ మీటింగ్ ను నిర్వహి స్తున్నట్లు తెలిపారు.బిజెపి పార్టీ శ్రేణులు, గిరిజన మోర్చా శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఇసుక ర్యాంపుల పేరుతో పెరుగుతున్న ఆదివాసీల గొడవలు

చర్ల ప్రభాతవార్త :
చర్ల మండలంలో శనివారం మండల కేంద్రంలో పూనెం వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ చర్ల మండలంలో ముఖ్యంగా కొయ్యూరు పంచాయతీ పరిధిలో గల ఇసుక ర్యాంపులలో రేజింగ్ కాంట్రాక్టర్ల అనాశిత ఆలోచనతో ఆదివాసి గ్రామాలలో ఆదివాసిలు రెండు గ్రూపులుగా విడిపోయి గొడవలు పెట్టుకునే పరిస్థితి దాపరించిందని వీటన్నిటికీ మూల కారణం బడా ఇసుక కాంట్రాక్టర్లు మరియు మితి మీరిన రాజకీయ జోక్యం తో ఆదివాసులు చిన్న భిన్నం అవుతున్నారని ఆరోపించారు. షెడ్యూల్ ప్రాంత గోదావరి పరివాహక ప్రాంతాలైన బూర్గంపాడు నుండి ఏటూరు నగరం వరకు భద్రాచలం నుండి పేరూరు వరకు ఉన్నటువంటి ఇసుక ర్యాంపులలో బినామీ కాంట్రాక్టర్లతో ఆదివాసుల సహజ ఇసుక వనరులను పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. పట్టాలు కడితే ఆదివాసీలు కోటీశ్వరులు అవుతున్నారని వస్తున్న వార్తల్లో నిజం లేదని. గడిచిన పది సంవత్సరాలు కాలంలో ఇసుక ర్యాంపులు నడిపాయి అందులో ఎంతమంది కోటీశ్వరులు అయ్యారు వారి



యొక్క బ్యాంక్ బ్యాలెన్స్ ఇంటి స్థితిగతులను పరిశీలించాలని సూచించారు. రోజువారి అవసరాల కోసం పనిచేసిన వచ్చే డబ్బులను చూసి కోటీశ్వరులు అయ్యారని చెప్పడంలో నిజం లేదని సూటిగా ప్రశ్నించారు.. ప్రశాంతంగా ఉన్నటువంటి ఆదివాసి గ్రామాలలో ఇసుక ర్యాంపుల పేరుతో బంధుత్వాలను చూడకుండా గొడవలు జరుగుతున్నాయని దీనంతటి కారణం కొంతమంది స్వార్థపరుల ఆలోచనతో ఇలాంటి గొడవలు జరుగుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో ఇర్ప ప్రకాష్, సోడి సురేష్, ఎలగల చంద్రరావు, ముత్తవరపు జానకిరామ్ పాల్గొన్నారు.




## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ప్రధాన అర్చకుడు కోటి రామ స్వరూప్ ఆచార్యులు... శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## రామయ్య సేవలో నల్గొండ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి


భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శనివారం నల్గొండ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమెంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



## అలవాల సతీష్ మృతి బాధాకరం

### - భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

చర్ల ప్రభాతవార్త:



అలవాల సతీష్ మరణం తీవ్ర బాధాకరమని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. చర్ల మండల వాసి సతీష్ ఇటీవల అనారోగ్యానికి గురై భద్రాచలం పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా శనివారం ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని తన ప్రగాఢ సంతాన సానుభూతిని వ్యక్తపరి చారు. ఎమ్మెల్యే వెంట చర్ల మండల నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా. తెల్లం

చర్ల ప్రభాతవార్త :



గత రెండు రోజుల క్రితం చర్ల మండలంలోని శాలిబజార్ లో నివాసం ఉంటున్న పోలూరి రమణ అనే వ్యక్తి పాముకాటు గురై మరణించాడు. విషయం తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శనివారం చర్ల మండల పర్యటనలో భాగంగా రమణ కుటుంబాన్ని పరామర్శించారు. రమణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారంవిజయవాడకు చెందిన చిన్నబాబు, పుష్పాంజలి దంపతులు రూ.1,00,005ల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ స్వీపర్ లక్ష్మీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ లో బస్టాండ్ శుభ్రం చేస్తున్న లక్ష్మీకి ఒక పర్సు దొరికింది. అది తీసుకువచ్చి స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరావుకి ఇవ్వగా అందులో ఉన్న డబ్బులను లెక్కబెట్టగా పదివేల రూపాయలు ఉన్నవి. ఆ పర్సులో ఉన్న పాలడుగు శివ (గుంటూరు వాసి)ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ ఆధారంగా అల్లం నాగేశ్వరరావు ఫోన్ చేసి వారికి డబ్బులు పోయిన విషయం తెలుపగా వారు వచ్చారు. అట్టి పర్స్ ను లక్ష్మీ చేతుల మీదుగా పాలడుగు శివకు స్టేషన్ మేనేజర్ సమక్షంలో అందజేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా. తెల్లం

చర్ల ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చే కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో శనివారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చర్ల మండలంలోని రాళ్ల గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులు శ్రీదేవి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పట్టు వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సిబిఎస్ఇ పాఠశాల ప్రారంభోత్సవమని కొండంత రాగం తీసి బోర్లా పడ్డ సింగరేణి యాజమాన్యం

## - రాజకీయ నాయకుల పెత్తనం వల్ల వాయిదా పడ్డ పాఠశాల ప్రారంభోత్సవం

## - యాజమాన్యం తప్పును సరిచేసుకోవాలని ఏఐటిపయూసి డిమాండ్...

కొత్తగూడెం, జూన్ 14 – ప్రభాతవార్త:

సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికల సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) సింగరేణి ప్రాంతాలలో సి బి ఎస్ ఇ విద్యను కార్మికుల పిల్లలకు అందించేలా చూస్తామని ఎన్నికల మానిఫెస్టోలో పెట్టి, ఎన్నికల్లో గెలిచిన అనంతరం యాజమాన్యంతో మాట్లాడగా, ఆర్‌జి2 ఏరియా లో ప్రయోగాత్మకంగా తొలి దశ పాఠశాలకు ఈ నెల 13వ తేదీన ప్రారంబించడానికి యాజమాన్యం అంగీకరించిందని, కానీ అట్టి ప్రారంభోత్స వానికి రాజకీయ రంగు పులిమి మంత్రులను ఇతర ప్రజాప్రతినిధులను పిలిచి ఆహ్వానాన్ని తయారు చేసి, సింగరేణి యూనియన్ గుర్తింపు ఎన్నికలలో గెలిచిన ఏఐటియూసి నాయకుల పేర్లను కోడ్ ఆఫ్ డిసిప్లిన్ పాటించకుండా ఆహ్వాన పత్రికల్లో ఎక్కడో చివర వ్రాయడం యాజమాన్య నిర్లక్ష్య స్వభావానికి అద్దం పడుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.వీరస్వామి శనివారం శేషగిరి భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో దుయ్యబట్టారు. పాఠశాల ప్రారంభోత్స వమని ఎంతో గొప్పగా ప్రచారం చేసి లక్షలకొద్ది రూపాయలు ఖర్చు చేసినప్పటికీ, రాజకీయ నాయకుల మధ్య విభేదాల వల్ల ఈ కార్యక్రమాన్ని నిలిపి వేయడం ఎంతవరకు సభబని, సింగరేణి యాజమాన్యం రాజకీయ నాయకుల మెప్పు కోసం ఎందుకు అత్యుత్సా హం ప్రదర్శించి ఈ కార్యక్రమాన్ని వారిచేతిలో ఎందుకు పెట్టాల్సి వచ్చిందో వారు కార్మికులకు సమాధానం చెప్పాలన్నారు. గతంలో ఏనాడూ లేని విధంగా సింగరేణి యాజమాన్యం తమ మెప్పు కోసం సింగరేణి కార్యక్రమాలను పూర్తిగా మంత్రులతో చేయించడం సబబు కాదని, సింగరేణి లో రాజకీయ జోక్యం ఎక్కువయ్యిందని వారు అన్నారు. సంస్థలో పారిశ్రామిక శాంతి, అభివృద్ధి మరియు ఉత్పత్తి కై ఎన్నికలు నిర్వహించిన యాజమాన్యం,



గెలిచిన గుర్తింపు సంఘానికి ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వాన పత్రికల్లో పేర్లు ముద్రించడంలో ప్రాధాన్యత ఇవ్వకుండా ఎక్కడో చివరన మొక్కుబడి గా వ్రాయడం సరైంది కాదని, సింగరేణి కి సంబందించిన కార్యక్రమాలను, ప్రారంభోత్స వాలను సింగరేణి యాజమాన్యమే అంతర్గతంగా గుర్తింపు సంఘాన్ని కలుపుకొని నిర్వహించాలని, సి బి ఎస్ ఇ పాఠశాల ను వెంటనే ప్రారంభించి సింగరేణి కార్మికుల పిల్లలకు అసౌకర్యం కలగకుండా చూడాలని పదేళ్లుగా కుప్పలు తెప్పలుగా పేరుకు పోయిన కార్మికుల సమస్యల మీధ, కొత్త బొగ్గు బావుల మీద, సింగరేణి కి రావాల్సి న సుమారు 37 వేల కోట్ల బకాయిల మీద ధృష్టి సారించాలని వంగ వెంకట్ మరియు వీరస్వామి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇక ముందు సింగరేణి యాజమాన్యం పద్దతి ప్రకారం అధికారిక కార్యక్రమాలను నిర్వహించాలని వారు హితవు పలికారు. ఈ సమావేశంలో కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి, కేజీఎం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున రావు, కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు, మాచర్ల శ్రీను, బండారు మల్లయ్య, గోపి, ఎస్. నాగేశ్వర్ రావు, సందేబోయిన శ్రీను, కె. రవీందర్, హుమాయూన్, తదితరులు పాల్గొన్నారు.

# క్రిమినల్ అప్పీల్ కేసును పరిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

కొత్తగూడెం లీగల్, జూన్ 14 – ప్రభాతవార్త:

జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్ అప్పీల్ ను శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఇరు వర్గాల కక్షిదారులతో చర్చించి కేసును పరిష్కరించారు. కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ ఏరియా కు చెందిన షేక్ కతీజా బేగం తన భర్త సికింద్రాబాద్ కు చెందిన డిఫెన్స్ కు సంబంధించిన మూడు పోర్టులో ఇంజనీరు షేక్ నజీర్ పై 2014లో డొమెస్టిక్ వైలెన్స్ కేసు దాఖలు చేయగా అట్టి కేసు మనోవర్తి ఇవ్వాల్సిందిగా షేక్ నజీర్ ను కోర్టు ఆదేశించింది. షేక్ నజీర్ జిల్లా కోర్టులో అపీలు దాఖలు చేసుకొనగా ఈ రోజున ఇరువర్గాల కక్షిదారులతో చర్చలు జరిపిన అనంతరం ఎస్ . కె.నజీర్ తన భార్య కత్తిజా బేగం కు ఒక లక్షా యాబది వేల రూపాయలు పూర్తి పరిష్కారం గా కోర్టు లో చెల్లించాడు . షేక్ నజీర్ తరఫున అరకాల రవికుమార్ , షేక్ ఖతీజ బేగం తరఫున బాగా



మాధవరావు లు న్యాయవాదులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ పట్టుపల్లి నిరంజన్ రావు పాల్గొన్నారు.

# కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్...

## - జిల్లా వ్యాప్తంగా 9 బెంచ్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

## - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్...

కొత్తగూడెం లీగల్, జూన్ 14 – ప్రభాతవార్త:

క్షణికావేశంలో చేసిన తప్పులను పెద్దమనసుతో క్షమించి రాజీమార్గంలో పయనించాలని, సమాజ సుఖశాంతులకు రాజీమార్గమే ఉత్తమమని న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. కలహిస్తున్న కక్షిదారుల ముఖాలపై చిరునవ్వు చూడడమే లోక్ అదాలత్ ధ్యేయమని స్పష్టం చేశారు. కలహాలు లేని సమాజమే అభివృద్ధి చెందుతుందని అన్నారు. కుటుంబ కలహాలను విడనాడి తమ యొక్క కేసులను సామరస్యంగ రాజీమార్గం ద్వారా జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం ఆధాతో పాటు ఇరువురు స్వేచ్ఛ జీవితాన్ని గడుపుతారని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి తెలిపారు. ఇంట్లో భార్యాభర్తలు చిన్న చిన్న సమస్యలను అక్కడే పరిష్కరించుకోవాలని కోర్టు మెట్ల వరకు రావద్దని తెలిపారు. కోర్టు కేసుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని అందుకు జాతీయలో లోక్ అదాలత్ మంచి వేదిక అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ తెలిపారు. కక్షిదారులకు మధ్యాహ్నం పులిహార,మంచినీటి సదుపాయాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. సాయి శ్రీ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం



బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు న్యాయవాదులు పాల్గొన్నారు. మెంబర్లుగ ఎ. పార్వతి, పి. విటల్, జి. రామచంద్రారెడ్డి, ఎన్ ప్రతిభ, వై. యుగంధర్ నాయుడు వ్యవహరించారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ గా న్యాయవాది పావని నియామకం

కొత్తగూడెం లీగల్, జూన్ 14 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ గా పాల్వంచ పట్టణానికి చెందిన యువ మహిళా న్యాయవాది ముమ్మాడి పావని ను నియమిస్తు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ మరియు జిల్లా జడ్జి పాటిల్ వసంత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నియమకపు ఉత్తర్వులు అందుకున్న పావని మాట్లాడుతూ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లో భాగమైన డిఫెన్స్ లీగల్ ఎయిడ్ సిస్టమ్ ద్వారా అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గా నియామకం పోందినందుకు భాథ్యతగా భావిస్తున్నాను అని, నిరుపేద నిందితులకు న్యాయ సహాయం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ భాద్యతలు అప్పచెప్పిన జిల్లా జడ్జి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ భద్రాద్రి కొత్తగూడెం ఛైర్మన్ పాటిల్ వసంత్ కు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ యం.రాజేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. పావని నియామకం పట్ల కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షడు జనపరెడ్డి గోపి కృష్ణ, కోశాధికారి కనకం చిన్ని కృష్ణ, ఇండియన్ లీగల్ ప్రోఫేషనల్స్ అసోసియేషన్ (ఐ.యల్. పి.ఏ) జిల్లా కమిటీ భాథ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆరు గ్యారెంటీలు నెరేవేర్చే దాకా ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వం

## - మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు

కొత్తగూడెం, జూన్ 14 – ప్రభాతవార్త:



శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు, మరియు 420 వాగ్దానాలను, నెరవేర్చే దాకా, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వమని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఆఫీసులో బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులతో జరిగిన సమావేశంలో మాజీ మంత్రి వనమా మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన అస్తవ్యస్తమని సీతారామ ప్రాజెక్టు నీళ్ల విషయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పూర్తి అన్యాయం జరిగిందని వనమా అన్నారు రానున్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని వనమా అన్నారు. కెసిఆర్, కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అక్రమ కేసులు పెట్టి కెసిఆర్ కేటీఆర్‌లను బదలాం చేయాలని చూస్తున్నారని వనమా అన్నారు. కేటీఆర్‌కు మళ్లీ రెండవసారి ఏసీబీ నోటీసులు ఇవ్వడం తీవ్రంగా ఖండిస్తున్నా ఎవరెన్ని కుట్రలు చేసినా కెసిఆర్, కేటీఆర్ లను ఎవరేమీ చేయలేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ మంత్రి వనమా అన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం చేసిన గుంటలను పూడ్చాలి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూన్ 14 – ప్రభాతవార్త:**



మంచినీటి సరఫరా పైపులైన్ల నిర్మాణం కోసం మిషన్ భగీరథ ద్వారా చేసిన గుంటలను వెంటనే పూడ్చాలని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని వెంగళరావు కాలనీ లో శనివారం కొత్వాల పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పూడ్చని గుంటలను,అపరిశుభ్రంతో పేరుకుపోయిన మురికి కాలవలను కొత్వాల కు చూపించారు. స్పందించిన ఆయన వెంటనే మున్సిపల్ అధికారులు దృష్టికి సమస్యలను తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణాలు చాలా ప్రాంతాల్లో అసంపూర్తిగానే ఉన్నాయని అన్నారు. గుంతలను యుద్ధ ప్రాతిపదికపై పుడ్చించాలని, అసంపూర్తిగా మిగిలిన పైప్ లైన్ నిర్మాణాలు చేపట్టాలని కొత్వాల అన్నారు.

**- "ప్రమాదంలో గాయపడిన బాలు నాయక్ ను పరామర్శించిన కొత్వాల"**

ఇటీవల ప్రమాదంలో గాయపడిన వెంగళరావు కాలనీ వాసి గుగులోతు బాలు నాయక్ ను ఈ సందర్భంగా కొత్వాల పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, సందు ప్రభాకర్, కాపర్తి వెంకటాచారి, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, వాసు మల్ల సుందర్రావు, సాంబయ్య, అరిగే గోపికృష్ణ, గుగులోతు నందిని, జర్పుల లింగ్యా తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలోనే దేశం సుభిక్షం ..

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు**

**పాల్వంచ టౌన్, జూన్ 14 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం లో బీజేపీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. మోడీ 11 సంవత్సరాల పాలన మీద ఈ సమావేశం లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వం లో మన దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. మోడీ పాలనలో దేశం లోని 4 కోట్ల పేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం చేపట్టినారు. 81 కోట్ల కుటుంబాలకు రేషన్ బియ్యం ఇస్తున్నారన్నారు. 55 కోట్ల ప్రజలకు ఆయుష్మాన్ భారత్ పథకం క్రింద వైద్య సేవలు అందిస్తున్నారు. పీఎం కిసాన్ పథకం క్రింద రైతులకు 3.7 లక్షల కోట్లు లబ్ది చేకూర్చారని, ప్రధాన మంత్రి ఫసల్ బీమాయోజన పథకం క్రింద 1.75 లక్ష కోట్లు మంజూరు చేశారన్నారు. రైతులకు ఎంఎస్‌పీ 150శాతం పెంచినారు. 490 కొత్త యూనివర్సిటీలు,8100 కొత్త కాలేజిలు మంజూరు చేసినారు.1.6 కోట్ల యువతకు యుగ నైపుణ్యాలు అందించినారు. దేశం అంతట 1.6 లక్షల స్టార్టప్ లు పెట్టినారు. 74 ఉండే విమానాశ్రయాలు 160 కి పెంచినారు. ప్రపంచం లోనే 4 వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ను తీర్చిదిద్దినారు. ప్రపంచం లోనే ఎత్తైన రైలు వంతెన చీనాబ్ వంతెన నిర్మాణం,130 ప్రపంచ స్థాయి వందే భారత్ రైళ్లు అదేవిధంగా అమృత్ భారత్ రైల్వే పథకం క్రింద 1300 రేల్వే స్టేషన్ల పునరాభివృద్ధి చేసినారు. 7 కొత్త ఐ ఐ టి లు, 8 కొత్త ఐ ఐ ఎం లు, 16 కొత్త ఎయిమ్స్ లు నిర్మించినారు. 12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ దున్నపోతుల రాజు,దాసరి రమేష్,సర్దార్ సురేష్ ,బత్తుల వెంకటేశ్వర్లు, భట్టు నరేష్, గుండు రాజు, మాదారపు లక్ష్మణ్, మాలోత్ ప్రశాంత్, కేసరి గిరి గౌడ్,బ నాగూర్ మీరా, మోహన్ రావు, కిట్టు, విజయ్, రాంబాబు, శేఖర్, రమేష్, రుద్ర, కిరణ్, సత్యంలు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపు పిల్లలకు టీషర్టుల పంపిణీ

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న డివైఎస్ఓ**

**కొత్తగూడెం, జూన్ 14 – ప్రభాతవార్త:**



సమ్మర్ క్యాంపు పూర్తయిన సందర్భంగా సమ్మర్ క్యాంపుకు వచ్చిన పిల్లలకు కోచ్ రియాజ్ మహమ్మద్ ఆధ్వర్యంలో రామవరం నజీర్ క్లాత్ స్టోర్, జాకీర్ కిరాణం, సుభాష్ ప్రోత్సాహంతో టీషర్ట్ లు అందించారు. టీ షర్ట్ ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా క్రీడాకారాధికారి పరంధామ రెడ్డి, మోటార్ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రావు, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్, తదితరులు పాల్గొని పిల్లలకు టీ షర్ట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడాకారుల అధికారి మాట్లాడుతూ సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో భాగంగా గ్రామాలలో పిల్లలను ఈ విధంగా ప్రోత్సహించడం చాలా సంతోషంగా ఉందని కొత్తగూడెం ఏరియాలోనే ఎక్కువ మంది పిల్లలు ఇక్కడే ఉన్నారని దీనికి కృషి చేసిన కోచ్ రియాజ్ ఆశాని అభినందించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ స్పోర్ట్స్ అసోసియేషన్ మహీదర్, న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ ప్రెసిడెంట్ బాబ్జి, మాటపర్తి రమేష్, జామలయా, వెంకటేశ్వర్లు, సత్తర్ రామవరం ప్రముఖులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కారం సుదీర్ జన్మదిన వేడుకలు..

**- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు**

**ములకలపల్లి జూన్ 14 ప్రభాతవార్త :**



సీతాయిగూడెం మాజీ సర్పంచ్ కారం సుదీర్ పుట్టినరోజు సందర్భంగా శనివారం కాంగ్రెస్ నాయకులు, సుదీర్ అభిమానులు, యువకులు మండల వ్యాప్తంగా కేట్, కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. మండలంలోని పూసుగూడెం, జగన్నాధపురం పంచాయతీ లలో కేక్ కట్టింగ్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జగన్నాధపురం ప్రధాన కూడలి లో జరిగిన వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని సుదీర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, జిల్లా నాయకులు, బత్తుల అంజి, నాయకులు అనుమాల సత్యనారాయణ, బాల అప్పారావు, శనగపాటి రవి, గాదె తిరుపతి రెడ్డి, పిడియాల బుజ్జిబాబు, నియోజకవర్గ యూత్ కాంగెస్ ఉపాధ్యక్షుడు పాలకుర్తి సుమీత్, అజీజ్, కౌలూరి ప్రసాద్, పుచ్చకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో గాయపడిన పాండురంగపురం మాజీ సర్పంచ్ జగదీష్

**- పరామర్శించిన కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూన్ 14 – ప్రభాతవార్త:**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పాండురంగాపురం తండా మాజీ సర్పంచ్ అజ్మీర జగదీష్ ను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు. శనివారం పాల్వంచ మండలం పరిధి పాండురంగపురం లోని జగదీష్ స్వగృహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు వెళ్లి ఆయనను పరామర్శించారు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స చేయాలని కొత్వాల డాక్టర్ తో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, దారా చిరంజీవి, ఇస్లావత్ లాలు, మార్గం అంకయ్య, బానోతు జేబ్రులాల్, బానోతు ప్రేమ్, ఇట్టబోయిన రాము, పులి సత్యనారాయణ, సందు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో వికసిత్ భారత్ 2047 సమావేశం

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 14 – ప్రభాతవార్త:**



భారత ప్రధాని 11 సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సాధించిన విజయాలను కార్యకర్తలకు శక్తి కేంద్ర ఇన్చార్జిలకు ముఖ్య నాయకులకు వివరిస్తూ మండలాధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో శ్రీనగర్ గ్రామపంచాయతీ నందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పైడిపాటి రవీందర్, మండల ఇంచార్జ్ కొడుకు శ్రీధర్ యాదవ్, సీనియర్ నాయకులు చారి హాజరైనారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ భారతదేశం గతంలో ఉన్న కాంగ్రెస్ 50 సంవత్సరాలు పరిపాలించిన లేని అభివృద్ధిని 11 సంవత్సరాల లో గౌరవ నరేంద్ర మోడీ గారి సాధించి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోనే నాలుగవ స్థానానికి తీసుకువచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు, మేక్ ఇన్ ఇండియా,స్టాండప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, బేటి పడావో బేటి బచావో, రైల్వేలను సమృద్ధిగా అభివృద్ధి చేస్తూ భారతదేశంలో ప్రపంచ చిత్రపటంలో అగ్రగామిగా నిలిపే ప్రయత్నంలో భాగంగా దేశ ప్రజలుగా మనమందరం సహకరించాలని అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు పైడిపాటి రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది డబుల్ ఇంజన్ సర్కారే అని అన్నారు మండల ఇన్చార్జి గొడుగు శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ మాలోత్ గాంధీ ఆధ్వర్యంలో లక్ష్మీదేవి పల్లి మండలంలో పార్టీ చాలా బాగా ముందుకు వెళుతుందని కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తప్పకుండా విజయం భారతీయ జనతా పార్టీ సాధిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు రెడ్డెం నవీన్ వెంకన్న ధనలక్ష్మి కవిత అరుణ సంపత్ కుమార్ మహిళా కార్యకర్తలు నాయకులు మరియు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వ హామీల అమలు పై సన్నగిల్లుతున్న ఆశలు..

- ప్రజల పక్షాన ఉద్యమ కార్యచరణ ఎజెండా..
- అమరుల స్ఫూర్తితో ఖమ్మం జిల్లా మహాసభలకు సన్నాహాలు
- మధిరలో జూలై 19, 20 తేదీల్లో సిపిఐ జిల్లా మహాసభలు
- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, దండి సురేష్





**మధిర జూన్ 13 ప్రభాతవార్త :**

ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో ఆశలు సన్నగిల్లుతున్నాయని జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. శనివారం మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ లో మహాసభల ఆహ్వాన కమిటీ సమావేశం మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా భాగం హేమంతరావు మాట్లాడుతూ, ప్రపంచ దేశాలలో నెలకొన్న యుద్ధం వాతావరణ పరిస్థితులు, ట్రంప్ ఏకపక్ష విధానాల వలన ప్రపంచ దేశాల మధ్య విభేదాలు నెలకొని ఈ పరిస్థితికి కారణమవుతున్నాయని తద్వారా నిత్యవసర వస్తువులు ప్రత్యకించి చమురు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని దీని ప్రభావం మన దేశం పై తీవ్రంగా ఉన్నదన్నారు. మోడీ విధానాలు పాల న అత్యంత ప్రమాదకరంగా మారాయని, మోడీ ప్రధానిగా కాగా సంపన్న వర్గాల ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు ఆ హామీలను విస్మరించి పాలన సాగిస్తున్న దని హేమంతరావు విమర్శించారు. హామీల అమలుకు సంబంధించి ప్రజల్లో తీవ్ర నిరాశ నిస్పృహాలు ఉన్నాయని ప్రజల ఆశలకు అనుగుణంగా పని చేయక పోతే ప్రభుత్వం ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా పేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ భరోసా అమలుపై ప్రజల్లో తీవ్ర గందరగోళం నెలకొందని ఇంత వరకు పేదల ఖాతాల్లో రూపాయి జమ కాలేదని రైతు భరోసా, రైతు రుణమాఫీ పై రైతుల్లో ప్రభుత్వం పై అప నమ్మకం ఏర్పడుతుందన్నారు. హామీల అమలుకు ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం పని చేయాలని సూచించారు. వ్యవసాయ రంగానికి ఊతమిస్తేనే రైతాంగం ముందుకు సాగుతుందని లేకుంటే వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గండి సురేష్ మాట్లాడుతూ, కమ్యూనిస్టు పార్టీ ప్రజా పోరాటాలలో అసువులు బాసిన అమరుల స్ఫూర్తిగా ఖమ్మం జిల్లా 23వ మహాసభలను మధిరలో జూలై 19 20 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై చర్చించుకుని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకునేందుకు మహాసభలను నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టగా రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మోలానా తదితరులు మాట్లాడారు. ప్రజా సంఘాల మహాసభలను జిల్లా మహాసభల లోపు నిర్వహించాలని అన్ని మండల మహాసభలను సకాలంలో పూర్తి చేయాలని సమావేశం తీర్మానించింది.

### ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా కర్నాటి రామ్మోహన్ రావు

జిల్లా మహాసభల సన్నాహక ఆహ్వాన కమిటీ అధ్యక్షులుగా ప్రముఖ విద్యావేత్త కర్నాటి రామ్మోహన్ రావు ను కార్యదర్శిగా బెజవాడ రవిబాబు, ఉపాధ్యక్షులుగా జమ్మల జితేందర్ రెడ్డి,ముందడపు రాణి, రహీం, బత్తిని నీరజ, కొండలరావు, పలువురుతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇవందట జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రాంగణంగా మహాసభల వేదిక నామకరణం చేయడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా 20 మండలాలు ఖమ్మం కార్పోరేషన్, మూడు మున్సిపాలిటీలకు ప్రాతినిధ్యం వహిస్తూ 600 మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరుకానున్నారన్నారు. నల్లమల గిరిప్రసాద్, సర్దార్ జమలాపురం కేశవరావు, వాసిరెడ్డి వెంకటపతి, రావెళ్ల జానకి రామయ్య లాంటి అనేక మంది యోధులు ఈ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడారని ఆ అమరుల స్ఫూర్తితో మహాసభలను నిర్వహించుకుని మహాసభల్లో భవిష్యత్తు కార్యాచరణ నిర్దేశించుకుని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాట కార్యాచరణ రూపొందించుకుంటామన్నారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లత, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి, మందడపు రాణి తదితరులు పాల్గొన్నారు.జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మోలానా తో పాటు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, మధిర ప్రాంత నాయకులు, ప్రముఖ విద్యావేత్త కర్నాటి రాంమోహన్రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ 23వ మహాసభలు మధిరలో జరనున్న నేపథ్యంలో ఆహ్వాన కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దివంగత సిపిఐ నేత పోటు ప్రసాద్ నగర్ లో మహాసభలు జరుగుతాయని సురేష్ తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్న మధిరలో మహాసభలు జరగడం విశేషమన్నారు.

# మధిరలో జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతం

- 529 కేసులు పరిష్కారం
- రూ.5.19 లక్షల జరిమానాలు



**మధిర జూన్ 14 ప్రభాతవార్త :**

శనివారం మధిర కోర్టులలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతమైంది. మధిర ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఎన్.ప్రశాంతి పరిధిలో 289కేసులు పరిష్కారం కాగా, 1,32,900జరిమానాలు గా విధించారు .అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల పరిధిలో 240 కేసులు పరిష్కారం కాగా 3,86,800జరిమానా విధించారు .ఈ సందర్భంగా న్యాయమూర్తి ముద్దాయిలకు విధించిన జరిమానాల్లో నుండి కొంత మొత్తాన్ని బాధితులకు అందేలాగా ఏర్పాటు చేశారు .ఈ విషయమై భాదితులు ,న్యాయవాదులు పోలీసులు హర్షం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా ల్ జడ్జి ఎన్.ప్రశాంతి మాట్లాడుతూ, కక్షిదారులు క్షణికావేశంలో చేసినటువంటి నేరాలలో పునరాలోచన చేసి రాజీపడటం వల్ల ఇరుపక్షాలు న్యాయం పొందినట్టు అవుతుందని, అనవసరపు పట్టింపులకు పోయి కేసులను జఠిలం చేసుకోవద్దని కోరారు. అనంతరం ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి దీప్తివేముల మాట్లాడుతూ భాదితులు ,ముద్దాయిలు ఒక అవగాహనకి వచ్చి రాజీ పడినట్లయితే అది రాజమార్గం అవుతుందని ,రాజీ పడడం అంటే ఓడిపోవడం కాదని అన్నారు.ఈ సందర్భంగా క్రిమినల్ కేసులలో విధించే జరిమానాలో కొంత మొత్తాన్ని బాధితులకు అందజేసే విధంగా అవార్డులు తయారుచేసి బాధితులకు అందజేయడం కొత్త వరవడి ని సృష్టించింది .దీని వల్ల బాధితులకు ఎంతో కొంత న్యాయం చేసినట్లు అవుతుందని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఎం. అబ్రహాం,బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లారావు,ఏపీపీజే భద్రయ్య, మధిర పట్టణ సిఐ దోమల రమేష్ ,ఎస్సై చంద్రశేఖర్ ,బ్యాంక్ అధికారులు పోలీస్ సిబ్బంది ,కోర్టు సిబ్బందితో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు..




# రెగ్యులర్ మార్కెట్‌గా మధిర ఏఎంసి కోసం ప్రతిపాదన

- ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు న్యాయం
- 16 నుండి మిర్చికొనుగోలు ప్రక్రియ ప్రారంభం
- మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు వెల్లడి

**మధిర జూన్ 14 ప్రభాతవార్త :**



మధిర వ్యవసాయ మార్కెట్ ను నిరంతర మార్కెట్ గా మార్పు చేసేందుకు,అలాగే మధిర బోనకల్ మార్కెట్ కమిటీ స్థలాలలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంతోపాటు ఇతర మోలిక సదుపాయాల కల్పనకు అధికారులు సాంకేతిక సిబ్బంది సహకారంతో ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఏఎంసి వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్ అద్దంకి రవి తో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్లో ఏఎంసి పరిధిలో 51,207 క్వింటాళ్ల బియ్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. సన్న ధాన్యానికి బోనస్ చెల్లించి కొనుగోలు చేయడం జరిగిందని, రైతుల ఖాతాల్లో సుమారు రూ.12 కోట్ల నగదును జమ చేయడం కూడా చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ముందస్తు అంచనా తో 5 లక్షల గన్ని బ్యాగులను సమకూర్చుకోవడం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా త్వరితగతిన కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించడం జరిగిందని తద్వారా రైతుకు పూర్తి న్యాయం జరిగిందని బండారు వెల్లడించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది మార్కెట్ ఆదాయం రూ.20 లక్షల పెరిగి రూ 4.87 కోట్లు వసూలు చేయడం జరిగింది అని తెలిపారు. రైతులకు మార్కెట్ ఏడాది పొడవునా అందుబాటులో ఉండే విధంగా రెగ్యులర్ మార్కెట్ గా చేసేందుకు గాను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రతిపాదిత నివేదికలను అందజేసి వారి సహకారం తోడ్పాటుతో రైతాంగానికి మేలు జరిగే విధంగా కృషి చేస్తామని బండారు తెలిపారు. ఈనెల 16న ఉ. 10 గం.లకు యార్డు ఆవరణలో మిర్చి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఏఎంసీ పరిధిలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. డిప్యూటీ సీఎం సహకారంతో మధిర ప్రాంత రైతాంగానికి మేలు జరిగే విధంగా మార్కెట్ను అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తామని చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు.

# బిఆర్ఎస్ మహిళా నాయకురాళ్లకు పుట్ట శైలజ పరామర్శ

*కాటారం, జూన్ 14, ప్రభాతవార్త*

కాటారం మండలంలో పలు బాధిత కుటుంబాలను మంథని మాజీ మున్సిపల్ ఛైర్‌ఫర్సన్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సతీమణి పుట్ట శైలజ శనివారం పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాటారం మండలంలోని రేగులగూడెం మాజీ ఎంపిటీసీ బండం రాజమణి అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటి వెళ్లి పుట్ట శైలజ పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడగి తెలుసుకున్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల మహిళా అధికార ప్రతినిధి బొల్లం రజిని అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. పరామర్శ కార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి, నాయకులు వంగల రాజేంద్రచారి, జక్కు శ్రవణ్, కొండపర్తి రమేష్, తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

**- పీఆర్సీ ఫిట్మెంట్‌ను ప్రకటించాలి**

**- పెండింగ్ డీఏలు అన్ని విడుదల చేయాలి**

**- టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి**



*కొత్తగూడెం టౌన్, జూన్ 14 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు వెంటనే చేపట్టాలని, ఉపాధ్యాయుల యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి పెండింగ్ బిల్లులను వెంటనే వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని, సిపిఎస్‌ని రద్దు చేయాలని జీవో 317 బాధ్యత ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్, పిఈటిపోస్టులను అప్గ్రేడ్ చేయాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని, ఈరోజు టిపిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాత పాల్వంచలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గాన్ని ఉద్దేశించి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. టిపిటిఎఫ్ కామన్ స్కూల్ విధానం కోసం ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కోసం కృషి చేస్తుందని, టిపిటిఎఫ్ కార్యకర్తలు ప్రభుత్వ పాఠశాలలో నిరంతరం నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర అంశాలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి విసుగు చెందిన ఉపాధ్యాయులు, తీవ్ర అసంతృప్తితో ఉద్యమ బాటకు సిద్ధమవుతున్నారని వారు అన్నారు. బాధ్యత గల టిపిటిఎఫ్ కార్యకర్తలు సమ సమాజం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ శిక్షణా తరగతులలో నిర్మాణంపని విధానం అనే అంశంపై పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.మనోహర్ రాజు, నిబంధనావళి విధాన పత్రం అనే అంశంపై రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఎస్.పూర్ణచంద్రరావు, క్యాంపెయిన్లలో ఎదురయ్యే సమస్యలపై అవగాహనమండల కమిటీల నిర్వహణ అనే అంశంపై రాష్ట్ర పూర్వ కార్యదర్శి మరియు ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు ఎం.రామాచారి వక్తలుగా మాట్లాడారు. ఈ శిక్షణా తరగతులలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బుటారి రాజు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.విజయ్, జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్ నాయక్, జిల్లా నాయకులు జె.రాంబాబు, బి.రమేష్, జి.కిషన్, జి.భాగ్య రావు, డి.ఉమాదేవి, వి.సరియా, ఎస్.కృష్ణ బాబు, ఎం.డి ఆసియా సుల్తానా, బి.ప్రసాద్ రావు, కె.మాధవరెడ్డి, గుమ్మడి సమ్మయ్య, మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో భాగంగా ప్రతీ ఒక్కరూ పాల్గొని

# "ప్రతీ అడుగు పచ్చదనం" చేయాలి

**- 45 లక్షల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలి**

**- నీటి బిందువు జలసింధువు" కార్యక్రమంలో 60 చెరువుల నిర్మాణం పూర్తి**

**- అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల సమావేశంలో సింగరేణి సీఎండీ బలరాం**



*కొత్తగూడెం, జూన్ 14 - ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ "ప్రతీ అడుగు పచ్చదనం" నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతుందని, దీనిలో అధికారులు, ఉద్యోగులు, స్థానికులు అందరూ పాల్గొనేలా ప్రత్యేక చొరవ చూపాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. శనివారం ఉదయం ఆయన సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల్లోని జనరల్ మేనేజర్లతో వివిధ అంశాల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 675 హెక్టార్లలో 45 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దీనిని విజయవంతం చేయడం కోసం ప్రతీ ఒక్కరూ తమకు సాధ్యమైనన్ని మొక్కలు నాటే విధంగా చొరవ చూపాలని కోరారు. "నీటి బిందువు జలసింధువు" కార్యక్రమంలో భాగంగా మొత్తం 62 మినీ చెరువుల నిర్మాణంలో ఇప్పటికే 60 చెరువులు పూర్తవడం సంతోషకరమని, మిగిలిన చెరువులు కూడా మరో వారం లోపు పూర్తి చేయాలన్నారు. సింగరేణి వ్యాప్తంగా సమీప గ్రామాల్లో 43 చెరువుల్లో మట్టి పూడికలు తీయాలని నిర్ణయించామని, వీటిలో ఇప్పటికి కేవలం నాలుగు మాత్రమే పూర్తయ్యాయి. కనుక మిగిలినవి త్వరగా పూర్తి చేయడానికి ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. వి ని యె ా గ దా ర ం ల క ం నాణ్యమైన బొగ్గు అందించడం కోసం ఇకపై సింగరేణి సంస్థ నుండి జి 14, జి 15 గ్రేడు గల బొగ్గు రవాణాను పూర్తిగా నిలిపివేయాలని, దానికి బదులు జి 13 గ్రేడ్ బొగ్గును సరఫరా చేయటానికి తగు ఏర్పాటు చేయాలని జనరల్ మేనేజర్లను ఆదేశించారు. చిన్న తరహా పరిశ్రమల వారు తమకు కావలసిన తక్కువ మోతాదు బొగ్గును సింగరేణి ఏరియాలకు వచ్చి తీసుకువెళ్లడం అంత వెసులుబాటు కావడం లేదని గమనించబడిందని, వీరి సౌకర్యం కోసం హైదరాబాదుకు సమీపంలో ఒక బొగ్గు విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని సంబంధిత అధికారులని ఆదేశించారు. భూపాలపల్లి ఏరియాలోని భూగర్భ గనులలో సాండ్ స్టోయింగ్ కోసం గోదావరి నది నుండి ఇసుక సేకరణకు గాను వెంటనే క్వారీ ఏర్పాటుకు అనుమతులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఈ అండ్ ఎం డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, జనరల్ మేనేజర్ సి పి పి ఏ. మనోహర్, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ ఎన్.వి. రాజశేఖర్ రావు, కార్పోరేట్ నుండి వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, ఏరియాల్లోని జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.



# రక్తదానం, అవయవదానం చేయడం ప్రతీ ఒక్కరి బాద్యత

**- డాక్టర్ నాగరాజు**

*కొత్తగూడెం టౌన్, జూన్ 14 - ప్రభాతవార్త:*




ప్రపంచ రక్త దాత దినోత్సవం సందర్భంగా సింగరేణి గర్ల్స్ హై స్కూల్ లో శనివారం యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్త దాతలను సన్మానించడమైనది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన కొత్తగూడెం లోని ప్రముఖ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ యువత రక్త దానం చేయడానికి ముందుకు రావాలని, ప్రతి ఒక్కరు అవయవ దానం చేయుటకు ఓ బాధ్యతగా తీసుకొని ముందుకు రావాలని, యువతకు ప్రోత్సహిస్తున్న, యువతకు మార్గదర్శకంగా ఉన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జరప్ల బాలు ను అభినందించారు. అలాగే, ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు , మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంఘం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజ సేవ చేయడానికి ముందుకు రావాలని, దీనిని ఓ ఫ్యాషన్ గా తీసుకోవాలని దీనికి గాను తమ వంతు సహకారాన్ని అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అద్యక్షుడు రి. బాలు, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు లగడపాటి రమేష్ చంద్, యోగ గురువు గుములాపురం సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూల్ సింగ్, ముజాహిదీన్, రాజేష్, జుబ్బు, సరిత, మునీలా, నిరంజన్, అజీమ్ ఖాన్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 6494 కేసుల పరిష్కారం

*కొత్తగూడెం టౌన్, జూన్ 14 - ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 6494 కేసులు పరిష్కారం అయ్యాయని జిల్లా జడ్జి పాటిల్ వసంత్ తెలిపారు. కొత్తగూడెంలో సివిల్ కేసులు 9, 4మోటార్ వాహన ప్రమాద కేసులలో 16 లక్షల పరిష్కారం అయింది. క్రిమినల్ కేసులు 3658, పీఎల్‌సీ కేసులు బ్యాంకు కేసులు 115, సైబర్ క్రైం కేసులు 103 మొత్తం 3934 కేసులు పరిష్కారం అయ్యాయి. ఇల్లెందు కోర్టులో సివిల్ కేసులు 3, క్రిమినల్ కేసులు 389, పీఎల్‌సీ కేసులు 159 మొత్తం కలిపి 551 కేసులు పరిష్కారం అయ్యాయి. భద్రాచలం కోర్టులో క్రిమినల్ కేసులు 1078, పీఎల్‌సీ కేసులు 168, మొత్తం పరిష్కారమైన కేసులు 1246. మణుగూరు కోర్టులో క్రిమినల్ కేసులు 763 ప రిష్కారం అయ్యాయి.

# సింగరేణి డైరెక్టర్ (పా)గా గౌతమ్ పోట్రు బాధ్యతలు స్వీకరణ

*కొత్తగూడెం, జూన్ 14 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థ లో డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ (పా) గా నియమితులైన శ్రీ గౌతమ్ పొట్రు శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలను డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె. వెంకటేశ్వర్లు అదనపు బాధ్యతగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్. బలరామ్ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ పొట్రుకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సంస్థ డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్. డి. ఎం. సుభాని మరియు జీఎం మార్కెటింగ్ ఎన్.వి. రాజశేఖర్ రావు తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.



# రైతు రక్షణ పర్యావరణ హితం కోసం విత్తన చట్టం

**- విత్తన చట్టం ముసాయిదాపై బొంతు రాంబాబు**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే నూతన విత్తన చట్టం రైతుల రక్షణ, పర్యావరణ హితం ప్రధాన లక్ష్యం గా ఉండాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో రాష్ట్ర విత్తన చట్టం ముసాయిదా పై అభిప్రాయ సేకరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డి, సభ్యులు భూమి సునీల్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, నల్లమల వెంకటేశ్వరరావు జిల్లా వ్యవసాయ అధికారులు పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశం లోనే విత్తన భాండాగారం ఉందని కానీ కంపెనీలకు విత్తనోత్పత్తి చేస్తున్న రైతులకు రక్షణ లేదు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక కోటి 25 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతా ఉంటే, 20 లక్షల క్వింటాలు విత్తనాలు అవసరం ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర అవసరాలకు మించి విత్తనాలు తయారీ ఉత్పత్తి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు. ఒకనాడు రైతు తన పంట ఉత్పత్తి నుంచి విత్తనాలు తయారీ చేసుకొని పంటలు పండించారన్నారు. 1991 తర్వాత బహుళ జాతి కంపెనీల ప్రవేశంతో విత్తనాలు తయారీ మొత్తం కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిందని రైతులు నష్టపోతే నష్టపరిహారం పొందే అవకాశం కూడా లేకుండా పోయిందన్నారు. కల్తీ విత్తన విక్రయదారులపై కఠిన చర్యలు లేవన్నారు. గత పది సంవత్సరాల కాలంలో 991 కల్తీ విత్తనాల కేసులు నమోదైతే ఎంతమంది మీద పీడి యాక్ట్ నమోతు యిందో వివరాలు కూడా లేవని అన్నారు .తెలంగాణ రాష్ట్రాన్ని సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా గా పేరు రావాలంటే విత్తనోత్పత్తి రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు . చట్టం ఎంత పకడ్బందీగా రూపొందించిన అమలు చేసే అధికారులు నిర్లక్ష్యంతో నీరుగారి పోతుందని



అభిప్రాయపడ్డారు. నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులు ఫిర్యాదు చేస్తే పోలీస్ శాఖ , వ్యవసాయ శాఖ ఫిర్యాదులు కూడా స్వీకరించడం లేదని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఆహార పంటలు వాణిజ్య పంటలతో పాటు ఉద్యానవన శాఖ పరిధిలోని పంటలను కూడా సమగ్ర విత్తన విధానంలో భాగం చేయాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పామాయిల్ తోటల్లో వస్తున్న ఆఫ్ టైం మొక్కలు రైతులు ఆదాయాలకు గండికోడుతున్నాయని అన్నారు , మొక్కజొన్న విత్తన కంపెనీలు తమ ఎజెంట్ లు ద్వారా ఇష్టానుసారం వ్యవహరిస్తు రైతులకు డబ్బులు చెల్లించకుండా మోసపూరిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాల సమస్య తలెత్తినప్పుడు వ్యవసాయ శాఖ తక్షణమే స్పందించి సకాలంలో కల్తీ నిర్ధారణ చేయాలని రైతు నష్టపోయిన ఆదాయాన్ని పరిగణలోకి తీసుకొని నష్టపరిహారాన్ని తక్షణమే అందించే విధంగా జిల్లా కలెక్టర్ చైర్మన్గా కమిటీ ఉండాలని, సివిల్ కోర్టులు వినియోగదారాల ఫోరం అందుబాటులో ఉన్న సత్వర న్యాయం జరగటం లేదన్నారు. ఫాస్ట్ ట్రాక్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. బహు ళజాతి కంపెనీల నుంచి రైతులను రక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తున్న నూతన విత్తనసట్టం దోహదపడాలని కోరారు. ,ఈ కార్యక్రమంలో వివిధ రైతు సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు తోపాటు రైతులు , పాల్గొన్నారు.

# నేడు నెల నెలా... వెన్నెల

**- అనశ్వరం నాటిక ప్రదర్శన**

**ఖమ్మం కల్చరల్ జూన్ 14 ప్రభాతవార్త:**

ఈ నెల 15 వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు నెలనెలా... వెన్నెల 95 వ నెల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమం నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రహ్మణ్య కుమార్, మోటమర్రి జగన్మోహన్రావు, కె దేవేంద్ర డాక్టర్ నాగబత్తిని రవి, డాక్టర్ వేల్పుల విజేత, వేముల సదానంద్, నామ లక్ష్మీనారాయణలు ఒక ప్రకటనలో తెలియజేశారు . ఈ నెల ప్రదర్శనలో భాగంగా శ్రీ కృష్ణ తెలుగు థియేటర్ ఆర్ట్స్ వారి "అనశ్వరం" నాటిక ప్రదర్శన మరియు స్థానిక కళాకారుల కళారూపాలు ఉంటాయని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కార్పొరేషన్ ఖమ్మం కార్పొరేటర్ కమర్తపు మురళి, ఆత్మీయ అతిథులుగా బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ అధినేత బత్తినేని నాగప్రసాద్ మరియు బత్తినేని నీరజ తదితరులు హాజరవుతారని తెలిపారు. ఖమ్మం నగర ప్రజలు, కళాకారులు కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# వెలకట్టలేని శ్రమ పారిశుద్ధ్య కార్మికులదే : మేయర్

**ఖమ్మం కార్పొరేషన్ జూన్ 14 ప్రభాతవార్త:**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల లయన్స్ క్లబ్ భవనం నందు లైన్స్ క్లబ్ స్వర్ణోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన దుప్పట్లు, చీరలు, పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ లైన్స్ క్లబ్బులో మెంబర్స్ గా వున్నవారు వారు సంపాదించినదాంట్లోనుంచి ఎంతోకొంత సహాయం చేయాలని ఉద్దేశంతో సే వకార్యక్రమంలోముందుండి అనేక కార్యక్రమలు చేసారు.కరోనా విపత్తు లోకూడా అనేక కార్యక్రమలు చేసారు ఈ రోజు మున్సిపల్ వార్కర్స్ కి చీరలు, దుప్పట్లు పంపిణి చేసిన లైన్స్ క్లబ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో డ్రా.బొల్లి కొండ శ్రీనివాసరావు, గల్లా శ్రీరామ్, గోవిందరావు, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, కొప్పెర ఉపేందర్.



విశ్వేశ్వరరావు, మురళి కృష్ణ శానిటేషన్ సూపర్వైజర్ సాంబయ్య తదితరులు ఉన్నారు.

# కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయకేతనం

**ఖమ్మం విద్యా విభాగం,జూన్14, ప్రభాతవార్త:**

శనివారం ప్రకటించిన నీట్ ఫలితాలలో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. జాతీయ కోర్సు అయిన నీట్ ఫలితాలలో మా కళాశాల విద్యార్థులు 720 మార్కుల గాను సి హెచ్.రాగ్నె 556, బి.నందిని505,, జి . కావ్య 479, గీతిక 479, అశ్విని 467, అనిల్ కుమార్ 456, చార్మీ 449, గీత శ్రీ 447, హరిణి 441 మాధవన్ 434, షేట రాణి 430, దివ్య శ్రీ 424, దుర్గ మహేష్ 423, దేవంశీష్ 421, మోహిత్ కుమార్ 420, రాకేష్ 418, నిస్సి అమూల్య 418, వినీత 414, హాసిని 413, నవ్య 408, జనని 406, దేవా సుమ హర్షిని 403, రిషిత 402 మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి నీట్ పోటీ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్ , మాచవరపు కోటేశ్వరరావు , యార్లగడ్డ వెంకటేశ్వర రావు , కళాశాల ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య , అకాడమిక్ ఇంచార్జి ఏలూరి వంశీ కృష్ణ గారు, ఎ ఓ నిరంజన్ అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయకేతనంఖమ్మం విద్యా విభాగం,జూన్14, ప్రభాత వార్త: శనివారం ప్రకటించిన నీట్ ఫలితాలలో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. జాతీయ కోర్సు అయిన నీట్ ఫలితాలలో మా కళాశాల విద్యార్థులు 720 మార్కుల గాను సి హెచ్.రాగ్నె 556, బి.నందిని505,, జి . కావ్య 479, గీతిక 479, అశ్విని 467, అనిల్ కుమార్ 456, చార్మీ 449, గీత శ్రీ 447, హరిణి 441 మాధవన్ 434, షేట రాణి 430, దివ్య శ్రీ 424, దుర్గ మహేష్ 423, దేవంశీష్ 421, మోహిత్ కుమార్ 420, రాకేష్ 418, నిస్సి అమూల్య 418, వినీత 414, హాసిని 413, నవ్య 408, జనని 406, దేవా సుమ హర్షిని 403, రిషిత 402 మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి నీట్ పోటీ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్ , మాచవరపు కోటేశ్వరరావు , యార్లగడ్డ వెంకటేశ్వర రావు , కళాశాల ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య , అకాడమిక్ ఇంచార్జి ఏలూరి వంశీ కృష్ణ గారు, ఎ ఓ నిరంజన్ అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.




# 22న ఖమ్మంలో ఫోటో పరివార్ మేళ వర్క్ షాప్

**- పోస్టర్ను ఆవిష్కరించిన వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకట్**

**ఖమ్మం కార్పొరేషన్ జూన్ 14 ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా ఫోటో ,వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సరికొత్త టెక్నాలజీ వైపు మరో అడుగు అంటూ మన ఖమ్మంలో ఫోటో పరివార్ మేళ వర్క్ షాప్ ఈనెల జూన్ 22 ఆదివారం నాడు ఖమ్మం భక్త రామదాసు కళక్షేత్రం లో వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని ఖమ్మం జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మారగాని వెంకట్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టణ కమిటీ, ఖమ్మం రూరల్ కమిటీ, రఘునాధపాలెం కమిటీ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ మిత్రులు పాల్గొన్నారు ... ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వెంకట మాట్లాడుతూ ...22 తారీఖున ఖమ్మం పట్టణం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే మెగా ఫోటోగ్రఫీ వర్క్ షాప్ ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని దీని ద్వారా ప్రతి ఫోటోగ్రాఫర్ ఈ యొక్క ఫోటోగ్రఫీ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు... ఈ సందర్భంగా ఈ వర్క్ షాప్ కి మెంటర్స్ ఎడిట్ పాయింట్ రమేష్ గారికి భూపాల్ గారికి మరియు వాళ్ళ యొక్క సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు... అదేవిధంగా ఆ రోజున భోజన సౌకర్యాలు కల్పిస్తున్న ఖమ్మం సాయి ల్యాబ్ మేనేజ్మెంట్ కి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు...అలాగే జిల్లా వ్యాప్తంగా అందరు సహాయ సహకారాలతోటి ముందు ముందు ఇంకా ఎన్నో పెద్ద పెద్ద వర్క్ షాప్ లు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

# గురుపౌర్ణమి వేడుకల ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ

**ఖమ్మం కల్చరల్ జూన్ 14 ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని గాంధీచౌక్ షిర్డీ సాయి బాబా మందిరం 15వ గురుపౌర్ణమి వేడుకలకు సంబంధించిన ఆహ్వాన శుభ పత్రికలను శని వారం ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహిస్తున్నామని 30062025 సోమవారం ప్రారంభమై 10 072025 గురువారం వరకు బాబా వారికి ప్రతిరోజు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజన కార్యక్రమాలు ఉంటాయని మందిర చైర్మన్ డాక్టర్ వేములపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవపల్లి నిరంజన్, కురివెళ్ల జగన్మోహన్రావు, ఉమేష్, నూనె శ్రీను, రంగా ఆనంద్, పవన్, తీర్థాల శీను, ఎంసీ గుప్తా, రంగ సీతయ్య, తదితరులు పాల్గొన్నారు .

## సన్న బియ్యం అమ్ముకుంటున్న రేషన్ డీలర్లు..?

- రంగయ్య పల్లెలో రెండు షాపులను సీజ్ చేసిన తహసిల్దార్
- షాపులో ఉన్న దానికంటే ఎక్కువ బియ్యం ఉండడంతో అవాక్కైనా రెవెన్యూ అధికారులు
- సోమవారం రోజు అధికారికంగా సీజ్ చేస్తామంటున్న ఎమ్మార్వో
- రేషన్ డీలర్లను తొలగించాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం అంటున్న గ్రామస్తులు

రేగొండ జూన్ 15 ప్రభాతవార్త :



పేద ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ప్రభుత్వానికి మచ్చ తెస్తున్న అధికారులు. సన్న బియ్యం పంపిణీ చేయకుండా పేద ప్రజలకు చుక్కలు చూపిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకోవాలంటున్న పేద ప్రజలు. పేద ప్రజల బియ్యాన్ని మాయం చేసేందుకు సిద్ధమైన రేషన్ డీలర్లను గుర్తించిన అధికారులు ఆ షాపులను చూసి చేసిన సంఘటన మండలంలో జరిగింది. వివరాల్లోకి వెళితే మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో రెండు రేషన్ షాపులు ఉన్నాయి. గత నాలుగు నెలల నుండి ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుంది. ఈనెల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూడు నెలల రేషన్ పంపిణీ చేయాలని నిర్ణయించింది. అదేవిధంగా ప్రతి కుటుంబానికి సన్నబియ్యాన్ని మూడు నెలల రేషన్ను అందిస్తుంది. కాగా కొంతమంది డీలర్లు గతంలో లాగా అలవాటు పడి సన్నబియ్యాన్ని కూడా అమ్ముకునేందుకు సిద్ధమయ్యారు. లబ్ధిదారులకు ఎక్కువ ధర చెల్లిస్తామని నమ్మబలికి వేలిముద్రలు వేయించుకొని బియ్యం పంపిణీ చేసినట్లు రికార్డులో రాసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారు. రంగయ్యపల్లి గ్రామంలో రెండు రేషన్ షాపులు ఉండగా 46, నాలుగు నెంబర్ రేషన్ షాపుల్లో డీలర్లు లబ్ధిదారులకు బియ్యం ఇచ్చినట్లు రికార్డులో చూపుస్తూ బియ్యాన్ని పంపిణీ చేయకుండా ఉండడంతో అధికారులు గుర్తించినట్లు తెలిసింది. ప్రజలకు బియ్యాన్ని పంపించకుండా డబ్బులు ముట్ట చెప్పి బియ్యాన్ని మాయం చేసేందుకు రేషన్ డీలర్లు సిద్ధమైనట్లు అధికారులకు తెలిసింది. దీంతో అప్రమత్తమైన అధికారులు శుక్రవారం శనివారం రేషన్ షాపులను తనిఖీ చేశారు. దీంతో రేషన్ షాపుల్లో ఉన్నదానికంటే ఎక్కువ బియ్యం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సుమారు రెండు షాపుల్లో 30 కింటల బియ్యాన్ని మాయం చేసేందుకు సిద్ధమైనట్లు అధికారులు గుర్తించినట్లు తెలిసింది. రెండు షాపుల్లో ఉన్న రికార్డులను స్వాధీనం చేసుకుని ఆత్మకు తాళం వేసినట్లు తెలిసింది. ఈ విషయమై తాసిల్దార్ శ్వేత రావును ప్రభాతవార్త సంప్రదించగా రెండు షాపులకు తాళం వేసింది నిజమేనని తెలిపారు. సోమవారం రోజున అధికారికంగా సీజ్ చేస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా రేషన్ డీలర్లు చాలా ఇబ్బందుల గురి చేస్తున్నారని, బియ్యాన్ని సరిగా పంపిణీ చేయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సన్న బియ్యాన్ని కూడా తమకు అమ్మలని, లేకపోతే రేషన్ మీకు ఇవ్వమంటూ బెదిరిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. గతంలో లాగా రేషన్ డీలర్లు బియ్యాన్ని నల్ల బజారుకు అమ్మడానికి అలవాటు పడి ప్రజలకు చుక్కలు చూపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రెండు రేషన్ షాపుల డీలర్ల పై సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు. డీలర్లను కాపాడేందుకు రెవెన్యూ అధికారుల ప్రయత్నాలు బియ్యాన్ని మాయం చేసేందుకు సిద్ధమైన రేషన్ డీలర్లను కాపాడేందుకు కొంతమంది రెవెన్యూ అధికారులు సిద్ధమైనట్లు తెలిసింది. మండలంలోని రేషన్ డీలర్ల పై ఒకరిద్దరు రెవెన్యూ అధికారులు ప్రేమ అలకబోస్తున్నట్లు తెలిసింది. నెల నెల రేషన్ ఎంత వస్తుంది, ఎంత పంపిణీ చేయాలి రికార్డులు చేయాల్సిన అధికారులు చూసి చూడనట్లుగా వివరిస్తున్నట్లు ఆరోపణలు వెలివేస్తున్నాయి. రేషన్ బియ్యం పంపిణీ చేసే సమయంలో ఆ వాహనంలో రావాల్సిన రెవెన్యూ అధికారులు షాప్ కు రాకుండానే మైంటైన్ చేస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనాప్పటికీ రేషన్ డీలర్లను కాపాడేందుకు రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. ఈ విషయంపై సీరియస్ గా గ్రామస్తులు కలెక్షన్ దృష్టికి తీసుకెళ్తామని చెప్తున్నారు.

## రాజీమార్గం ఎంచుకోవాలి

- మణుగూరు జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్‌కోర్టు మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 14 ః



ప్రతిఒక్కరు సమయాన్ని వృదాచేయకుండా ఆలోచించి రాజీమార్గాన్ని ఎంచుకోవాలని జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్‌కోర్టు మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి అన్నారు. ఆయన శనివారం మణుగూరు కోర్టు ఆవరణలో నిర్వహించిన మెగాలోక్‌అదాలత్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భార్యాభర్తల గొడవల్లో పిల్లలకు అన్యాయం జరగకుండా రాజీమార్గాన్ని ఎంచుకోవాలని అన్నారు. ఈ మెగాలోక్‌అధాలత్‌లో మొత్తం 767 కేసులు రాజీచేసుకున్నారని, ఇందులో చెలానా రూపంలో రూ.4.90లక్షలు వసూలైనట్లు ఇందలో సీసీ అడ్మిషన్ కేసులు 54, సీసీ కాంపర్మైజ్ కేసులు 65, డీవీసీ కేసులు -1, ఎంసీ కేసులు-2, ఎస్‌టీసీఎన్‌ఐ కేసులు-1, ఎస్‌టీసీడీడీ కేసులు-644 మొత్తం 767 కేసుల్లో రాజీపడ్డట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం శ్రీనివాసరెడినడ, లీగల్‌ఎయిడ్ కౌన్సిల్ సర్వేశ్వరరావు, లీగల్‌ఎయిడ్ మెంబర్స్ పోశం భాస్కర్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా గ్రామాల్లోకి ఎవరైనా వస్తే సమాచారం ఇవ్వాలి

- మణుగూరు సీఐ పాటి నాగబాబు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 14 ః



కొత్తగా గ్రామాల్లోకి ఎవరైనా వచ్చినా, సంచరించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని మణుగూరు సీఐ పాటి నాగబాబు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలంలోని ఖమ్మంతోగు, బుగ్గ గ్రామాలను సందర్శించి స్థానికులతో మాట్లాడారు. ముఖ్యంగా గ్రామాల్లో సంఘవిద్రోహశక్తులకు ఆశ్రయం ఇవ్వవద్దన్నారు. ఏసమస్య వచ్చినా వెంటనే తమను సంప్రదిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

- వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోతే జరిమానాతో పాటు వాహనాలు సీజ్ చేస్తామని వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు హెచ్చరించారు. శనివారం ఆయన స్థానికంగా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు సంభవించినప్పుడు హెల్మెట్ వారి ప్రాణాలను కాపాడుతుందని, ఎంతో మంది యువకులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి ప్రమాదాల బారిన పడి మరణించి వారి తల్లిదండ్రులకు పుత్రశోకం మిగులుస్తున్నారని, మరికొందరు అంగవైకల్యంతో తల్లిదండ్రులకు భారంగా మారారన్నారు. ప్రమాదాలు సంభవించకుండా యువకులను కాపాడటమే లక్ష్యంగా మండలంలో ఆదివారం నుండి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులపై సైతం కేసులు నమోదు చేస్తామన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు, వెహికల్ ధ్రువపత్రాలు లేకుండా వాహనాలను నడిపితే జరిమానా విధించనున్నట్లు ఆయన తెలిపారు.




## క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు

- ఎంఈఓ నాగయ్య

పినపాక ప్రభాతవార్త, జూన్ 14:



మండల పరిధిలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడుళ్ల బయ్యారంలో తెలంగాణ క్రీడల పాఠశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి నాలుగవ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని ఎంఈఓ నాగయ్య తెలియజేశారు. జూన్ 18 న మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంబంధిత క్రీడాంశాలలో పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయబడుతుందని, పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకొని తమ వివరాలను ఆన్లైన్ వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసిన ప్రింట్ తీసుకుని 18 వ తారీకు ఉదయం 9గంటలకు ఏడుళ్ల బయ్యారం ఉన్నత పాఠశాలలో హాజరుకావాలని ఎంఈఓ తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అకౌంట్ అమలుచేయాలి

- మణుగూరు ఏరియా డీజీఎంకు ఐఎఫ్‌టీయూ నాయకుల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 14 ః



సింగరేణి కాంట్రాక్టు కార్మికులందరికీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అకౌంట్‌లో వేతనాలు జమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌పార్టీ మండల, పట్టణ అధ్యక్షులుగా కుర్రి, కుంటా

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 14 ః

మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులుగా కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్‌లు శనివారం పినపాక మాజీఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యర్తలు వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, గువ్వా రాంబాబు, అక్కి నర్సింహారావు, కేతా అప్పాజీరావు, జావిద్, ఆవుల నర్సింహారావు, బి.రవి, రాజ్‌కుమార్, రామకోటి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇమంది ఉదయ్ కుమార్ జన్మదిన వేడుక..

కొత్తగూడెం టౌన్, జూన్ 14 – ప్రభాతవార్త:





టీయూడబ్ల్యూజే (ఐజేయూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని సూర్య ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల నుంచి యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు తరలివచ్చి ఇమంది ఉదయ్ కుమార్ ను ఘనంగా సన్మానించి మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఉదయ్ కుమార్ రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజా సేవకు సైతం శ్రీకారం చుట్టిన ఉదయ్ కుమార్ ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని వక్తలు మాట్లాడారు. కుటుంబ సభ్యులు, జర్నలిస్టులందరి సమక్షంలో ఉదయ్ కుమార్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐ జే యు జాతీయ కౌన్సిల్ సభ్యులు దుద్దుకూరు రామారావు, ఐజేయు జిల్లా కార్యవర్గం మరియు యూనియన్ సభ్యులు ఇతర జర్నలిస్టులు, టీయూడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ వారి సభ్యులు సీనియర్ పాత్రికేయులు లోగాని శ్రీనివాస్ అన్ని మండలాల నుంచి సీనియర్ పాత్రికేయులు, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సైతం ఆత్మీయ విందుకు హాజరై ఉదయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. మరియు వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ సిబ్బందితో సమీక్ష

కొత్తగూడెం, జూన్ 14 – ప్రభాతవార్త:



కార్పొరేట్ యస్ పిసి కార్యాలయములో జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) సిహెచ్. లక్ష్మీనారాయణ, కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ అధికారి జాకీర్ హుస్సైన్ ఆధ్వర్యములో కార్పొరేట్ పరిధిలోని సెక్యూరిటీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ యొక్క సమీక్ష సమావేశంలో జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) సిహెచ్. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యస్ పిసి డిపార్టుమెంటులో యస్ పిసి సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది నిర్వహించాల్సిన విధి విధానాలను తెలియచేస్తూ ముఖ్యం గా హెడ్ ఆఫీస్ మెయిన్ గేటు , బంగ్లోస్ చెక్ పోస్ట్, మెయిన్ హాస్పిటల్ మరియు ఎస్టేట్స్ నందు విధులు నిర్వహించే సెక్యూరిటీ సిబ్బంది చాలా అలెర్ట్ గా విధులు నిర్వహించాలని మరియు డ్యూటీ హానర్ కోడ్ ఖచ్చితంగా పాటించాలని మరియు కంపెనీ యొక్క పేరు ప్రఖ్యాతలు ను కాపాడవలిసిన భాద్యత మన అందరి పైన ఉందనిగుర్తు చేసారు. మీకు ఏమైన గోప్యత సమాచారం తెలిసినవెంటనే మీ పై అధికారి కి మరియు ఇంటిలిజెన్సు వారికి తెలియజేయాలని తెలిపారు. యస్ పిసి సెక్యూరిటీ సిబ్బంది మరియు ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది అందరూ ఐక్యతగా వుండాలని, ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని అలాంటప్పుడే మన యొక్క విధులను సక్రమముగా నిర్వహించగలమని చెప్పారు.

## నీట్ ఫలితాలలో భవిష్య అకాడమీ ప్రభంజనం

ఖమ్మం విద్యా విభాగం జూన్ 14, ప్రభాతవార్త:

నీట్ ఫలితాలలో భవిష్య అకాడమీ ప్రభంజనం దృష్టిచ్చిందని అకాడమీ డైరెక్టర్ బండి రామిరెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. అకాడమీ విద్యార్థులు ఎంతో అసాధారణ స్థితిలో కూడా శ్రమించి అత్యధిక స్థాయిలో 720 మార్కులకు గాను 500 పైబడిన విద్యార్థులు ఇద్దరు (520, 508) 400 పైబడిన విద్యార్థులు 17 మంది 350 పైబడిన విద్యార్థులు 22 మంది మెడికల్ సీట్లను సాధించినట్లు తెలిపారు. డాక్టర్ కోర్స్ చేయాలని కలలు కనేవారికి భవిష్య మెడికల్ అకాడమీ కేర్ అఫ్ అడ్రస్ గా నిలుస్తుంది అని రామిరెడ్డి స్పష్టం చేస్తున్నారు. సరైన అకాడమిక్ ప్రోగ్రాం వల్లనే ఇంత మంచి ఘన విజయం సాధించామని తెలిపారు. విద్యార్థులు విజయదుందుభి మోగించడంతో సంస్థ అధినేత రామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకుల సంబరాలు హోరెత్తించారు. ఒకరినొకరు అభినందనలు తెలుపుకుంటూ ఆనందం పంచుకున్నారు.

## వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ కలిగి ఉండాలి

**- ఎస్ఐ రాజ్ కుమార్**

ఏటూరునాగారం రూరల్, జూన్ 14, ప్రభాతవార్త :




పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ఏటూరునాగారం, చిన్నబోయినపల్లి, రోయ్యూరు, ముల్లకట్ట, రాంనగర్, శివాపురం, శాపల్లి, శ్రీకర్రాజుపల్లి, చాల్పక గ్రామాలలోని ప్రజలకు ఏటూరునాగారం పోలీస్ వారి విజ్ఞప్తి మరియు హెచ్చరిక రేపటి నుండి ఆయా గ్రామాల ప్రజలు తమ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలెను ట్రిపుల్ రైడ్ ఒకే ద్విచక్ర వాహనం పైన ముగ్గురు వ్యక్తులు ప్రయాణించరాదు అలాగే వాహనాలు కు సంబందించిన పేపర్స్, ఇన్సూరెన్స్, డ్రైవర్ లైసెన్సు, వాహన లైసెన్స్, తప్పని సరిగా కలిగి ఉండవలెను. 15062025 నుండి స్పెషల్ డ్రైవ్ కండక్ట్ చేసి హెల్మెట్ లేని వాహనాలను సీజ్ చేసి ఫైన్ వేయబడును అందరు గమనించగలరని ఎస్ఐ రాజ్ కుమార్ తెలియ చేశారు.

## హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

**- వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోతే జరిమానాతో పాటు వాహనాలు సీజ్ చేస్తామని వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు హెచ్చరించారు. శనివారం ఆయన స్థానికంగా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు సంభవించినప్పుడు హెల్మెట్ వారి ప్రాణాలను కాపాడుతుందని, ఎంతో మంది యువకులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి ప్రమాదాల బారిన పడి మరణించి వారి తల్లిదండ్రులకు పుత్రశోకం మిగులుస్తున్నారని, మరికొందరు అంగవైకల్యంతో తల్లిదండ్రులకు భారంగా మారారన్నారు. ప్రమాదాలు సంభవించకుండా యువకులను కాపాడటమే లక్ష్యంగా మండలంలో ఆదివారం నుండి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులపై సైతం కేసులు నమోదు చేస్తామన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు, వెహికల్ ధ్రువపత్రాలు లేకుండా వాహనాలను నడిపితే జరిమానా విధించనున్నట్లు ఆయన తెలిపారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లే

**- జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి**

ఇల్లందు అర్బన్, జూన్ 14, ప్రభాతవార్త:



లోకదాలత్ లో రాజీ పడినట్లయితే ఇరువర్గాల వారు గెలిచినట్టేనని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. శనివారం కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం మాట్లాడారు. లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులు, రాజీ పడదగిన, మనోవర్తి, గృహింస, చెక్ బౌన్స్, ప్రామిసరీ నోటు కేసులలో ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు. తద్వారా ఎంతో విలువైన కాలాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చునని, అంతేకాకుండా ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పైకోర్టుకు వెళ్లి అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. కక్షిదారులు గ్రామస్థాయిలో పెద్దమనుషుల సమక్షంలో రాజీ చేసుకున్న కేసులలో, వారు చేసే అగ్రిమెంట్లకు చట్టబద్ధత ఉండదని తెలిపారు. కోర్టుకు వచ్చి లోక్ అదాలత్ ద్వారా రాజీ పడినట్లయితే చట్టబద్ధత ఉంటుందన్నారు. కక్షిదారులు పంతాలకు పోకుండ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి గారి చేతుల మీదుగా కక్షిదారులకు మొక్కలు పంపిణీ చేసి, విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు పెద్దూరి వెంకట నరసయ్య, పప్పుల గోపీనాథ్ దంతాల ఆనంద్, ఎస్. వెంకటేశ్వర్లు, జూనియర్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల మొబైల్ నంబర్ల మార్పు

**-విద్యుత్ శాఖ ఏఈఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి**

మహాముత్తారం, జూన్ 14, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలో విద్యుత్ అధికారులు, సబ్‌స్టేషన్ల మొబైల్ నంబర్లు మార్పు చేయడం జరిగిందని విద్యుత్ శాఖ మహాముత్తారం ఏఈఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. 33/11కేవీ బోర్లగూడెం సబ్‌స్టేషన్ మొబైల్ నంబర్ 8712486752, 33/11కేవీ మహాముత్తారం సబ్‌స్టేషన్ మొబైల్ నంబర్ 8712486753, మహాముత్తారం విద్యుత్ శాఖ ఏఈ మొబైల్ నంబర్ 8712486754, మహాముత్తారం లైన్ ఇన్స్‌పెక్టర్ మొబైల్ నంబర్ 8712486755 అని తెలిపారు. కావున పైన పేర్కొన్న సంబంధిత నంబర్ల ఆధారంగా విద్యుత్ శాఖ సమాచారం నిమిత్తం సంప్రదించవచ్చని విద్యుత్ శాఖ మహాముత్తారం ఏఈఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అకౌంట్ అమలుచేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 14 :

సింగరేణి కాంట్రాక్టు కార్మికులందరికీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అకౌంట్‌లో వేతనాలు జమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## చేతివాటం ఉంటేనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు..

టేకుమట్ల జూన్ 14 ప్రభాతవార్త:



చేతి వాటం ఉంటేనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని. బహుజన సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి వేల్పుగొండ మహేందర్, బహుజన సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్ల కమిటీల పేరుతో అధికార పార్టీ నాయకులను అ్నదాల మెక్కిస్తూ వారు చెప్పిన వారికే ఇండ్లు మంజూరు చేస్తూ గ్రామాలలో లేని వారికి గృహాలు మంజూరు చేస్తూ. వారి నుండి చేతివాటం తీసుకుంటూ నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగాన్ని తప్పుతోవా పట్టిస్తూ నిజమైన నిరుపేదలను ఇందిరమ్మ ఇళ్లకు అర్హులుగా గుర్తించకుండా. గ్రామాలలో లేని వారికి గృహాలు మంజూరు చేస్తూ నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మురారి సదానందం, నియోజకవర్గ అధ్యక్షులు దామోదర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోడపాక విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో ముమ్మరంగా బడి బాట..!!

- ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో విద్యాప్రగతి
- చదువుల తల్లికి వందనం బడిబాటకు వెల్దాం
- హెడ్మాస్టర్, ఉపాధ్యాయుల ఆద్వర్యంలో

ఇంటింటికి పిలుపు

తాడ్వాయి ప్రభాతవార్త జూన్ 14:



ఇంటికి వచ్చిన చదువుల తల్లి అందరు మెచ్చిన కల్పవల్లి అని ప్రభుత్వం బడిబాటను ప్రారంబించింది, ఈక్రమంలోనె మండలంలోని మేడారం ఇంగ్రీష్ హైస్కూల్ హెడ్మాస్టర్ ,ఉపాద్యాయులు ఇంటింటా బడిబాటను నిర్వహింస్తున్నారు. ఇంటింటికి పర్యటిస్తు సర్కారుబడిలొ సక్కటి చదువులు ఆట,పాటలతొ విద్యాబోదన సౌష్టిక ఆహరం విద్యావంతులైన ఉపాద్యాయులు చక్కటి మెరుగైన బోదనతొ చక్కటిపలితాలు వస్తున్నాయి. మీపిల్లలను మాపిల్లలను సర్కారుబడిలోనె చదివించి వారిభవిష్యత్తుకు బంగారు బాటవేద్దామని ,తల్లిదండ్లులకు యాజమాన్యం పిలుపునిస్తుంది. పచ్చనిచెట్లకింద ఆహల్లాదకరమైన వాతావరణంలొ అనందం ఆరోగ్యం గా ఎదుగును ఇంగ్లీష్ మీడియం నిర్వహకుల బాడిబాటకు తల్లిదండ్లుల నుంచి మంచిస్పందన వస్తుంది. మేడారం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లొ మెరుగైన జిల్లాటాప్ లొ పలితాలు సాదిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాటలు వేస్తున్నామని తెలుపుతున్నారు.విద్యాబోదనతొ పాటు కంప్యూటర్ శిక్షణ కూడనేర్పించబడును అన్నివిదాలుగా జిల్లాలోనే టాప్ టెన్ గా నిలుస్తుంది క్రీడల్లోనూ వాలీబాల్, ఖో ఖో ప్రతిభ పరీక్షలొ ఉత్తమపలితాలను బాలికలు సాదిస్తున్నారు. పదిపలితాల్లొ జిల్లాటాప్ లొరాణించగా 100 శాతం రిజల్లుతెచ్చి కలెక్టర్ దివాకర్ టి ఎస్ అభినందించారు. మంత్రిసీతక్క విద్యార్థులను శాలువాలతొ సన్మానించారు.

## మల్లారంలో అమ్మ మాట అంగన్వాడి బాట

దమ్మపేట రూరల్, జూన్ 14 ప్రభాతవార్త :



రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మల్లారం అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బడి కార్యక్రమాన్ని సూపర్వైజర్ సాలమ్మ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో కిశోర బాలికలకు మిల్లెట్ సిక్కి అందించటముతో పాటు ఆవరణలో మొక్కలు మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎం. అలివేలు, హేమ, ఆశ, మదర్స్ కిషోర్ బాలికలు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ ప్రభుత్వానికి అర్చకుల కృతజ్ఞతలు

దమ్మపేట రూరల్, జూన్ 14 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధూప,దీప నైవేద్యం పథకం కింద అర్చకుల సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అశ్వరావుపేట నియోజకవర్గ అర్చకులు కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణను గండుగులపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖలకు అర్చకుల సంక్షేమ నిధికి కృషి చేసినందుకు ఎమ్మెల్యే ద్వారా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వివిధ దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కు పలు సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దేవాదయ శాఖలో జరుగుతున్న సానుకూల మార్పులు అర్చకుల జీవితాల్లో వెలుగులు నింపుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## అధికారులతో సమీక్ష సమావేశం

దమ్మపేట రూరల్, జూన్ 14 ప్రభాతవార్త :



అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి తన క్యాంపు కార్యాలయంలో శనివారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్, ఐటీడీఏ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఐదు మండలాల్లో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు లతోపాటు భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమగ్రంగా అధికారులతో చర్చించారు. ఐదు మండలాలలోని ప్రధాన సమస్యలపై తక్షణమే పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.




## ఘనంగా సిపిఐ మండల 16వ మహాసభ

- ఏకగ్రీవంగా మండల కౌన్సిల్ కార్యవర్గం ఎన్నిక

అశ్వారావుపేట రూరల్, జూన్ 14 ప్రభాతవార్త:



సిపిఐ అశ్వారావుపేట మండల 16వ మహాసభ శనివారం ఘనంగా నిర్వహించారు. మూడేళ్ళకోసారి జరిగే ఈ మండల మహాసభకు మండలంలోని అన్ని గ్రామాల సిపిఐ నాయకులు కార్యకర్తలు శాఖా కార్యదర్శులు, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనగా 49 మంది సభ్యులతో మండల కౌన్సిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ క్రమంలో మండల ఇంచార్జిగా సీనియర్ నాయకులు ప్రస్తుత మండల కార్యదర్శి గన్నెన రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకోగా మండల కార్యదర్శిగా వగ్గెల అర్జునరావు, సహాయ కార్యదర్శిలుగా చిన్నయ్య, కోర్స తిరుపతిరావు, ముక్కంటిలను ఎన్నుకున్నారు. కాగా ముందుగా సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ షాబీర్ భాష పార్టీ జెండాను ఆవిష్కరించగా సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ రజబలి పేరుతో నిర్మించిన సిపిఐ నియోజకవర్గ కార్యాలయాన్ని ఆయన రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ భాష మాట్లాడుతూ మండల కార్యవర్గంలో ఎన్నికైన ప్రతి ఒక్క సభ్యుడు చురుకుగా పనిచేస్తూ పార్టీని ముందుకు నడిపించడానికి కృషి చేయాలని అదేవిధంగా ప్రజలతో మమేకమై పనిచేస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వారి సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. వంద సంవత్సరాల చరిత్ర ఉన్న పార్టీ సిపిఐ పార్టీ అని బూర్జవ పార్టీలకు వ్యతిరేకంగా ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో ఉద్యమాలను చేసిన ఘనత సిపిఐ పార్టీకు ఉందని అన్నారు. అనంతరం సిపిఐ అశ్వారావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ మండల కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రతి ఒక్క సభ్యుడు మండలంలో పార్టీ అభివృద్ధికి తోడ్పడుతూ సిపిఐ పార్టీని మరింత ముందుకు నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి పంచాయతీలో మన అభ్యర్థుల ఎంపికలో, వారి గెలుపులో మండల కమిటీ సభ్యుల పాత్ర చాలా కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ నూకవరపు విజయకాంత్, జోగిరాజు, సయ్యద్ జాకీర్, జక్కం బలరాం, పఠాన్ జలాల్, అనిల్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, సిపిఐ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమీక్ష సమావేశంలో పాల్గొన్న మండల అధికారులు

అశ్వారావుపేట రూరల్, జూన్ 14 ప్రభాతవార్త:

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంప్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలో ఉన్న అయిదు మండలాల పంచాయతీరాజ్, ఐటిడిఎ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అశ్వారావుపేట మండల పంచాయతీరాజ్, ఐటిడిఎ అధికారులు పాల్గొనగా అశ్వారావుపేటలో ఇప్పటివరకూ చేపట్టిన, జరుగుతున్న పనుల సమగ్ర నివేదికను ఎమ్మెల్యేకు వివరించారు. అంతే కాకుండా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై, సమస్యల పరిష్కారం గురించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు.



# మున్నూరు కాపు కుల కార్పొరేషన్ కోసం కృషి చేస్తా: కట్ల

**కట్లకు మున్నూరు కాపుల ఆత్మీయ సన్మానం**

**రేణుకాచౌదరికి రుణపడి ఉంటా**





వైరా,మే14,(ప్రభాతవార్త): వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు నందు రేచర్ల బజార్ వద్ద ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కుల సన్మాన కార్యక్రమం ఇటీవల పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కట్ల రంగారావుకి ఘనంగా సన్మానం నిర్వహించారు. పిసిసి ప్రధాన కార్యదర్శిగా రాష్ట్రంలో కాపు కులస్తులకు ఒకే ఒక్క పదవి లభించిందని, అదృష్టం నాకు దొక్కడం కోసం ప్రయత్నం చేసిన కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకాచౌదరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు కట్ల రంగారావు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌కి కూడా తనకు ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ ప్రభుత్వ పెద్దలు, కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకాచౌదరి సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని కట్ల రంగారావు సనానమన కార్యక్రమం సభలో పేర్కొన్నారు. తన రాజకీయ జీవితం 35 సంవత్సరములో నేను ఏ హోదాలో పనిచేసిన మున్నూరు కాపులు నా రాజకీయ జీవిత ఎదుగుదలలో ఎంతో కృషి చేశారని, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మున్నూరు కాపులకు కూడా టికెట్లు దక్కేవిధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన వారికి మాటిచ్చారు. సన్మాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళ సోదరిసోదరీమణులు పాల్గొన్నందుకు వారికి కృతజ్ఞలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, ముళ్ళపాటి సీతారాములు, రేచర్ల నాగేశ్వరరావు, రేచర్ల రాముడు, కట్ల నాగరాజు, కామిశెట్టి రవికుమార్, కట్ల సంతోష్, దాసరాజు కుటుంబరావు, యన్నం నాగేంద్రరావు, రేచర్ల పుల్లయ్య, వీరంశెట్టి సీతారాములు, మూల దుర్గాప్రసాద్, ముదిగొండ మహేష్, ఆది శ్రీకాంత్(బాబి), మిట్టపల్లి సైదులు, దండ్యాల నర్సింహారావు, రేచర్ల అసత్యం, రేచర్ల వెంకటేష్, పుప్పాల అనంతరామయ్య, పుప్పాల సైదులు, పాలెపు సైదులు, రేచర్ల ప్రభాకర్, రేచర్ల చిన్న విశ్వనాథం, ఆర్‌వి.రేచర్ల జనార్ధన్, నవీన్, రేచర్ల వెంకటేశ్వర్లు, కరెంటు రామారావు, పెద్ద ఎత్తున మున్నూరు కాపు మహిళలు పాల్గొన్నారు.

# వర్గ పోరాటాల ద్వారా పార్టీని బలోపేతం చేయాలి : పొన్నం



కామేపల్లి,జూన్ 14 (ప్రభాత వార్త): సిపిఎం వైరా డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులు కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో రెండో రోజుశనివారం పార్టీ రాష్ట్ర నాయ కులు పొన్న వెంకటేశ్వరరావు పార్టీ సభ్యుల పని పద్ధతులపై క్లాస్ బోధించారు.ప్రిన్సిపాల్ గా పార్టీ డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం వ్యవహరించారు.రాష్ట్రంలో రాష్ట్రంలో దేశంలో అన్ని రకాల ప్రజలు అనేక సమస్యలతో సతమత మవుతున్నారు అన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని, పేదలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని,రైతుల కల్తీ విత్తనాలను అరిక ట్టాలని,ఎరువులు రైతులకు సబ్సిడీతో అందించాలని, బోనస్సు వెంటనే వేయాలని, నిరుద్యోగ సమస్యను పరిష్క రించాలని కోరారు.ఆ సమస్య లపై ప్రజలను పోరాటాల ద్వా రా పరిష్కారం అయ్యేటట్టు పనిచేయాలని పిలుపునిచ్చా రు.ప్రజల తరఫున ప్రజా సమస్యల పట్ల నికరంగా నిలబడేది సిపిఎం పార్టీ కార్యకర్తలే అని అన్నారు. ప్రజా దోపిడికి వ్యతిరేకంగా పోరాడా ల్సిన సమయం ఆసన్నమైంద ని అన్ని రకాల ప్రజలను పెట్టుబ డుదారులు దోపిడీ చేస్తున్నార ని అవకాశం గా ఆసరాగా చే సుకొని కల్తీ విత్తనాలు,కల్తీ పురుగుమందులతో బడా కంపెనీలు దోపిడీ చేస్తుందని వాటిని అరికట్టే దాంట్లో ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. సమస్యలను పరిష్క రించాలని పరిష్కారాన్ని కృషి చేయాలని పిలుపునిచ్చారు, రాజకీయ అర్ధశాస్త్రం అంశం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ బోధించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ ,తాళ్లపల్లి కృష్ణ,కొండెబో యిన నాగేశ్వరావు,సుంకర సుధాకర్ మండల కార్యదర్శి లు అంబటి శ్రీనివాసరెడ్డి, కుందనపల్లి నరేంద్ర,దొంతె బోయిన నాగేశ్వరావు,చెరు కుమల్లి కుటుంబరావు,బాణా ల శ్రీనివాసరావు,వింజం నాగ భూషణం,బాదవత్ శ్రీనివా స్,అడప ఉపేందర్,రాయల సత్యనారాయణ, హుస్సేన్, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# యుపీఎస్సీ సీఏపీఎఫ్ ఎగ్జామ్ లో 256 ర్యాంక్ సాధించిన వరప్రసాద్



కారేపల్లి జూన్ 14(ప్రభాతవార్త): సింగరేణి మండలం మేకల తండాకు చెందిన జిల్లా కాంగ్రెస్ నేత బా నోత్ రామ్మూర్తి కుమారుడు బానోత్ లక్ష్మీ వరప్రసాద్ సెంట్రల్ డీఎస్పీ పోస్ట్ కు ఎంపికయ్యారు. యూపీఎస్సీ నిర్వహించిన సీఏపీఎఫ్ ఎగ్జామ్ లో 256 వ ర్యాంక్ సాధించి సిఏఎస్ఎఫ్ సెంట్రల్ డీఎస్పీగా ఎంపిక అయ్యారు. మండల కేంద్రమైన కారేపల్లి హోలీఫెయిత్ స్కూల్లో ప్రాథమిక విద్యను అభ్యసించి, యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీలో డిగ్రీ పూర్తి చేసి, సోషియాలజీలో పీజీ చేసిన లక్ష్మీ వరప్రసాద్ యు పి ఎస్ సి నిర్వహించిన సీఏపీఎఫ్ ఎగ్జామ్ లో ప్రతిభ కనబరచడం హర్ష ణీయమని కొనియాడుతూ కారేపల్లి మండల వాసులు లక్ష్మీ వరప్రసాద్ కు అభినందనలు తెలిపారు. తనకు విద్య ఎలాగూ రాలేదని తెలుసుకొని తన కుటుంబ సభ్యులైన ఇద్దరు కూతుళ్లను ఎంబిబిఎస్ చదివించి, కుమారుడిని కూడా ఉన్నత చదువులు పూర్తి చేయించడంతోపాటు సెంట్రల్ డీఎస్పీగా ఎంపికయ్యేందుకు తల్లిదండ్రులు బానోత్ విజయరామ్మూర్తి నాయక్ లు చేసిన కృషిని మండల వాసులు అభినందనలు తెలిపారు. కాగా మండలంలోని పలు పార్టీలకు చెందిన నాయకులు లక్ష్మీ వరప్రసాద్ ను అభినందించారు.

**లక్ష్మీ వరప్రసాద్ నుఅభినందించిన దయాకర్ రెడ్డి**

మేకల తండాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బానోత్ రామ్మూర్తి నాయక్ కుమారుడు లక్ష్మీ వరప్రసాద్ యూపీఎస్సీ ర్యాంక్ సాధించి, సెంట్రల్ డిఎస్పి పోస్టుకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొంగులేటి కార్యాలయ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి శనివారం స్వీట్ తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. ర్యాంక్ సాధించిన లక్ష్మీ వరప్రసాద్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

## నేడు మాణిక్యారం ఫీడర్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

కారేపల్లి జూన్ 14 (ప్రభాతవార్త): చీమలపాడు సబ్ స్టేషన్11 కేవీ మాణిక్యారం ఫీడర్లో ఆదివారం మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ట్రాన్స్కో ఏఈ కే.రామకృష్ణ తెలిపారు. చీమలపాడు సబ్ స్టేషన్ వద్ద శనివారం ఆయన మాట్లాడుతూ, మాణిక్యారం ఫీడర్లో విద్యుత్ లైన్ మరమ్మతుల దృష్ట్యా నాను నగర్ తండా, గుడి తండా, మాణిక్యారం, గాదెపాడు, ఎర్రబోడు గృహ, వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. .కాబట్టి విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కారేపల్లి జూన్ 14 (ప్రభాతవార్త) సింగరేణి మండలం ముసెల్లగూడెం గ్రామానికి చెందిన తమ స్నేహితుడు బి వీరన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సమా చారం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఆ కుటుంబానికి ఆర్థిక భరోసానిస్తూ లక్షా 15 వేల రూపాయలు సేకరించి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేసేందుకు నిర్ణయం తీసుకున్నారు.2004 పూర్వ విద్యార్థు లు ఆ కుటుంబంలోని చిన్నారుల సంరక్షణ కోసం పైకాన్ని ఇవ్వాలని నిర్ణయించుకున్నారు రెండు మూడు రోజుల్లో ఎమ్మెల్యే సమక్షంలో చెక్కున అందజేయనున్నట్టు పేర్కొన్నారు .




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## కష్టాల నుంచి విముక్తి కలిగించేది మార్క్సిజం మాత్రమే



తల్లాడ, జూన్ 14, (ప్రభాతవార్త కష్టాల నుంచి విముక్తి కలిగించేది మార్క్సిజం మాత్రమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని కుర్నవల్లి ఫంక్షన్ హాల్‌లో సత్తుపల్లి డివిజన్ రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభించి, మాట్లాడుతూ కార్మిక వర్గ దృక్పదంతో సిపిఎం పనిచేస్తుందన్నారు. మార్క్సిజం లేని నిజం సిద్ధాంతాలతో సిపిఎం పనిచేస్తుందని, ప్రపంచ వ్యాప్తంగా చైనా సోషలిస్ట్ వ్యవస్థ బలమైన ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందిందన్నారు. సిపిఎం శ్రేణులు క్షేత్ర స్థాయిలో ప్రజలతో నిత్యం సంబంధాలతో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌గా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి వ్యవహరించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు చలమాల విఠల్‌రావు, మోరంపూడి పాండురంగారావు, అయినాల రామలింగేశ్వరరావు, తన్నీరు కృష్ణార్జునరావు, కొలికపోగు సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

## మల్లూరు తండాలో భూ భారతి సదస్సు



తల్లాడ, జూన్ 14, (ప్రభాతవార్త మండల పరిధిలోని మల్లూరు తండాలో శనివారం భూ భారతి సదస్సు నిర్వహించారు. తండా వాసుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి భూ భారతి సదస్సులు వేదికలు కానున్నాయని తహశీల్దార్ వి. సురేష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి డిటి స్టాలిన్, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, షేక్ మీర్జా జాని షరీఫ్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాద స్థల ఘటనపై ఎస్సై విచారణ



కారేపల్లి: జూన్ 14 (ప్రభాతవార్త సింగరేణి మండలం కారేపల్లి క్రాస్ రోడ్ లోని వివాదాస్పదంగా ఉన్న ఇరు వర్గాలకు సంబంధించిన ఇంటి స్థలాన్ని శనివారం కారేపల్లి ఎస్సై బైరు గోపి విచారణ చేపట్టారు. గత కొంతకాలంగా ఇంటి స్థలం వివాదం కొనసాగుతుంది. ఇరు వర్గాలకు చెందిన వారు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో, వారి ఫిర్యాదు మేరకు ఎస్సై బైరు గోపి ఘటనా స్థలాన్ని పరిశీలించి, విచారణ చేశారు. ఇరు వర్గాలకు సంబంధించిన వారు ఇచ్చిన సమాచారాన్ని నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ వివాద స్థలంలో ఎవరు కూడా ఎలాంటి కట్టడాలను చేపట్టకూడదని ఆయన సూచించారు.

# మతోన్మాదం వల్ల ప్రాథమిక హక్కులకురక్షణ లేదు...

**- విద్యా పరిరక్షణ కమిటీ చైర్మన్ రమేష్ పట్నాయక్**

*సత్తుపల్లి జూన్ 14 ప్రభాతవార్త :*



మను ధర్మాన్ని రక్షించేందుకే బీజేపీ పాలనలో కాషాయ సంఘ పరివారం మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తోందని విద్యా పరిరక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ రమేష్ పట్నాయక్ అన్నారు. శనివారం సత్తుపల్లి కళాభారతిలో బత్తుల వెంకటేశ్వరరావు జీవన రేఖలు పుస్తకావిష్కరణ జరిగింది. అనంతరం బత్తుల వెంకటేశ్వరరావు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు కొండపల్లి విజయకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో మతోన్మాదం మను ధర్మం అంశం పై రమేష్ పట్నాయక్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రమేష్ పట్నాయక్ మాట్లాడుతూ వర్ణ ధర్మం వలన భారతదేశంలో నిచ్చెనమెట్ల సమాజం ఆర్భవించిందన్నారు. మనుధర్మం మతోన్మాదం జోడెట్ల లాంటివని,వీటి వల్ల మత,కుల,భాషా, ప్రాంతీయ,లింగ ఆధిపత్యాలు పెరుగుతాయన్నారుఇవన్నీ విడదీయలేని ఒకే చెట్టు కొమ్మలాంటివన్నారు.మతోన్మాదం వల్ల స్వాతంత్రోద్యమ పోరాట ఫలితంగా రాజ్యాంగంలో సాధించుకున్న ప్రాథమిక హక్కులపై దాడి జరుగుతుందని రమేష్ పట్నాయక్ అన్నారు. కార్మికులు, రైతులు, ఉద్యోగులు,ఇతర అన్ని వర్గాల ప్రజలు తమ హక్కులను కోల్పోతారని పేర్కొన్నారు.మధ్యయుగాల్లో కూడా అన్ని మతాల ప్రజలు సామరస్యంగా కలిసిమెలిసి జీవించారని గుర్తు చేశారు.ఆనాడు మత ఘర్షణలు జరగలేదని రాజ్య విస్తరణ కోసమే ఆనాడు యుద్ధాలు జరిగాయి తప్ప మతవ్యాప్తి కోసం జరగలేదనిభక్తి ఉద్యమం కూడా వ్యాప్తి చెందిందని రమేష్ పట్నాయక్ అన్నారు.

**బత్తుల స్ఫూర్తితో ఉద్యమించాలి**

**- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య**



నక్సల్బరీ, శ్రీకాకుళ ఉద్యమ పోరాట స్ఫూర్తితో దోపిడీ పీడనలేని సమాజం కోసం బత్తుల వెంకటేశ్వరరావు తమ జీవితాన్ని త్యాగం చేశారని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి నరసయ్య, ( సీపీఐ ఎం.ఎల్.) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు లు పేర్కొన్నారు. 1969 లో జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో బత్తుల వెంకటేశ్వరరావును ఆనాటి పాలకులు పొట్టన పెట్టుకున్నారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నేడు యువత పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత శివలింగం, బత్తుల వెంకటేశ్వరరావు మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు కూకలకుంట రవి, రారా కృష్ణారావు, వరదాచారి, ఎ.లింగారావు, బురహాన్, చిట్టి సత్యనారాయణ, కొత్తా శ్రీను,పిల్లి మల్లికార్జున్ , కాటినేని శ్రీనివాసరావు, ట్రేడ్ యూనియన్ నాయకులు ఎ. వెంకటరెడ్డి, అమర్లపూడి శరత్ , మాస్ లైన్ నాయకులు గంటా శ్రీనివాసరావు, గోకినేపల్లి లలిత, బీరెల్లి లాజర్,తాటి రాజు ,బత్తుల వెంకటేశ్వరరావు, ట్రస్ట్ లైబ్రేరియన్ యనమాల కృష్ణయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..

**- ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన**

**తెలంగాణ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్**

*బూర్గంపహాడ్, జూన్ 15, ప్రభాతవార్త:*





ప్రజలకి మెరుగైన వైద్య సేవలు అందించాలని , ప్రాథమిక వైద్య సేవలు ప్రతి మారుమూల గిరిజన పల్లెలకు అందించాలని తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సదుపాయాలు క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా వైద్య సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి ఓపి రిజిస్టర్ను పరిశీలించి అభినందించారు. ల్యాబ్ రూమ్, మందుల గది, డెలివరీ రూమ్, ఓపి రూమ్, ఆసుపత్రి చుట్టూ పరిసర ప్రాంతాలు , టాయిలెట్స్ వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో మొక్కల నాటి సంరక్షణ చేపట్టాలని సూచించారు. మందులు కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరుపై ఆయన డాక్టర్ లక్ష్మీ సాహితిని సిబ్బందిని అభినందించారు. అనంతరం మీటింగ్ హాల్లో హాస్పిటల్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ముఖ్యంగా ఆశ వర్కర్ నుండి హెల్త్ మెడికల్ ఆఫీసర్ వరకు ఒకరికి ఒకరు కోఆర్డినేట్ చేసుకొని వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేయొద్దని, ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ శాతం పెంచాలని, గర్భిణీ స్త్రీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీ అయ్యేవిధంగా చూడాలని అన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల ఆరోగ్యాలను ప్రతినిత్యం గమనిస్తూ ఆరోగ్య సూత్రాలను ప్రజలకు వివరిస్తూ నిత్యం అందుబాటులో ఉండే ఆశ వర్కర్లను, ఏఎన్ఎం లను అభినందిస్తూ బాధ్యత సేవగా చేసే విధంగా మెలగాలని సూచనలు అందించారు. వైద్యశాల విషయంలో ఇలాంటి నిర్లక్ష్యం చేసిన సహించేది లేదన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా వైద్యాధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ భాస్కర్ నాయక్, కొత్తగూడెం డిప్యూటీ డిఎంహెచ్ఓ జయలక్ష్మి, భద్రాచలం డిప్యూటీ డిఎంహెచ్ఓ చైతన్య, ఎన్ సి డి పిఓ మధువరన్, జిల్లా టీవీ ప్రోగ్రాం ఆఫీసర్ పుల్లారెడ్డి, మెడికల్ ఆఫీసర్ లక్ష్మి సాహితి, ఆయుర్వేద డాక్టర్ జయ, హెచ్ వి లు రమణ, వెంకట నరసింహా, ఆసుపత్రి సిబ్బంది జితూ నాయక్, జై బాబు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్లో విద్యుత్ అధికారుల మారిన ఫోన్ నెంబర్లు...

*సత్తుపల్లి జూన్ 14 ప్రభాతవార్త :*

సత్తుపల్లి డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నెంబర్లు మారిన దృష్ట్యా ఈ కొత్త నెంబర్లు ఈరోజు నుంచి పరిగణలోకి వచ్చినట్లు సత్తుపల్లి విద్యుత్ శాఖ డీఈ రాములు శనివారం తెలిపారు. డివిజన్ పరిధిలోని డిఈతో సహా ముగ్గురు ఏ డి ఈ నెంబర్లు, 13 మంది ఏఈ ల మారిననంబర్లు ఈ విధంగా ఉన్నాయి. సత్తుపల్లి విద్యుత్తు డి ఈ రాములు నెంబర్ 8712483728, సత్తుపల్లి ఏ డి ఈ ప్రసాద్ బాబు నెంబర్ 8712483791, పెనుబల్లి ఏడీఈ నంబర్ 8712483754, తల్లాడ ఏ డి ఈ నంబర్ 8712483803, సత్తుపల్లి ఏఈ 8712483770, సత్తుపల్లి రూరల్ ఏఈ 8712483767, ఏం సూరు ఏ ఈ 8712483782, రాయుడుపాలెం ఏఈ 8712483757, పెనుబల్లి ఏఈ 8712483750, లంకపల్లి ఏఈ 8712483742, కల్లూరు ఏ ఈ 8712483732, పెద కోరుకొండి ఏఈ 8712483756, తల్లాడ ఏఈ 8712483812, కుర్నవల్లి ఏఈ 8712483799, ఏన్కూరు ఏఈ,8712483797, సత్తుపల్లి టెక్నికల్ ఏఈ,8712483729, సత్తుపల్లి ఏ.ఈ కమర్షియల్,8712483730,కొత్త నెంబర్లన్నీ నేటి నుంచి వాడుకలో వస్తున్నట్లు డి ఈ రాములు తెలిపారు.




# భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ప్రైవేటుకి వద్దు...

**- ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ**

*సత్తుపల్లి జూన్ 13 ప్రభాతవార్త :*




సత్తుపల్లి పట్టణంలోని భవననిర్మాణ కార్మికుల అడ్డాల వద్ద శనివారం ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశవ్యాప్తంగా 1996 కార్మిక చట్టం ప్రకారం దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసింది, సంక్షేమ బోర్డు వల్ల భవన నిర్మాణం కార్మికులు అనేక సంక్షేమ ఫలాలు అందుకుంటున్నారని వీటిని భవననిర్మాణ కార్మికులకు దూరం చేసే ప్రక్రియలో భాగంగా ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టడం కోసం కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పూనుకుంటుందని రామకృష్ణ అన్నారు. తక్షణమే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సంక్షేమ బోర్డును ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చే ప్రతిపాదనను తక్షణమే నిర్మించుకోవాలని ప్రభుత్వాన్ని ఏఐటియుసి డిమాండ్ చేశారు. ఉన్నది సంక్షేమ బోర్డుని కాపాడుకునే దానికోసం ఈనెల 17న హైదరాబాదులోని సంక్షేమ భవనం ముట్టడించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి తడక మల్ల యోబు. హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ సత్తార్. నందిపాటి శీను. వెంకన్న .కోటేశ్వరావు. శివ, కళ్యాణ్. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# టియుసిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

*పెనుబల్లి, జూన్ 14, ప్రభాతవార్త:*

ఈ నెల 21, 22న నిజామాబాద్ లో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్స్ లో శనివారం పోస్టర్ల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ మాట్లాడుతూ దేశంలో సంఘటిత సంఘటిత రంగాలలో సుమన్ 42 కోట్ల మంది కార్మిక వర్గం ఉందని ఇందులో కేవలం ఏడు కోట్ల మంది కార్మికులకు సామాజిక భద్రత కనీస వేతనాలు ఇతరత్ర చట్టాల అమలవుతున్నాయని, మిగతా 35 కోట్ల మంది కార్మిక వర్గం చాలీచాలని జీతాలతో జీవితాలు వెళ్ళదీస్తున్నారని వారు అన్నారు. సంస్థలను కారు చౌకగా ఆదానికి అంబానీలకు కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం పూనుకున్నదని దేశ పరిశ్రమల దెబ్బతీసి విదేశీ పెట్టబడిన విచ్చలవిడిగా దేశంలోకి ఆహ్వానిస్తున్నారని దీనికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నదని వారు అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మహాసభలు నిర్వహించుకొని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటుందని మహాసభల విజయవంతానికి కార్మిక వర్గం కృషి చేయాలని వారి కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో పాపారావు, బి సరోజినీ, టి రామ్ లీ, ఏవి రమణ, టీ నాగమ్మ, ఈ శిరీష, ఎస్.కె బిబి , ఎస్కే కైరున్ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్‌కు నోటీసులు పంపించడం దుర్మార్గమైన చర్య

**- తిరుమలాయపాలెం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు భాష బోయిన వీరన్న**

తిరుమలాయపాలెం, జూన్ 14(ప్రభాతవార్త):



సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలుకు ప్రశ్నిస్తున్నందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని తిరుమలాయపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న ఓ ప్రకటనలో తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్ములాఈ రేస్ కోసం హెచ్ఎండీఏ ఖాతా నుంచి పంపిన రూ.44 కోట్లు ఆ సంస్థ అకౌంట్‌లోనే ఉన్నాయని కేటీఆర్ స్పష్టం చేసినప్పటికీ వాటిని వెనకి తెప్పించడం చేతకాని సీఎం మరోసారి ఏసీబీ ద్వారా కేటీఆర్ కు నోటీసులు పంపారని విమర్శించారు.హైదరాబాద్ నగరానికి, తెలంగాణకు ఎంతో పేరు తెచ్చిన ఫార్ములాఈ రేస్‌ను అర్ధాంతరంగా రాజకీయ దురుద్దేశంతో రద్దు చేసి ఆ సంస్థ వద్ద ఉన్న రూ.44 కోట్ల ప్రజాధనాన్ని వెనకి తెచ్చే ప్రయత్నాన్ని ఉద్దేశపూర్వకంగా పకనపెట్టారని మండిపడ్డారు. నోటీసుల పేరుతో ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకునేందుకు కుట్ర చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.

## చిలుకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



మధిర జూన్ 14 ప్రభాతవార్త :

మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో పెద్ద ఎత్తున ప్రజలు మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్య కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు వంశీకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామంలో అత్యంత వైభవంగా జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, ఏఎంసీ ఛైర్మన్ బండారు నరసింహారావు, బ్లాక్ అధ్యక్షుడు చావా వేణు తదితరులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మారుమూల గ్రామంలో ఉన్న చిలుకూరు గ్రామపంచాయతీలో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో పైలట్ ప్రాజెక్టు కింద గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలిచిన సంధ్య గ్రామ అభివృద్ధికి కృషి చేశారని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కోట్ల నిధులను మంజూరు చేయించి గ్రామానికి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించుకోవడంలో వంశీ దంపతుల కృషి అభినందనీయం అని అన్నారు. అలాగే ప్రజలు తమకు జరిగిన మేలును గుర్తించి స్వచ్ఛందంగా రాజకీయాల కతీతంగా కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలవడం గొప్ప విషయం అన్నారు. త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకునే విధంగా ప్రజలు సిద్ధంగా ఉండాలని, తద్వారా చిలుకూరు గ్రామాన్ని మోడల్ గ్రామంలో మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం దక్కుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవి కుమార్ చిలుకూరు గ్రామ మాజీ సర్పంచ్ నిడమానూరి సంధ్య గ్రామ కమిటీ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ సీనియర్ నాయకులు ముప్ప వెంకయ్య బాబు,కర్నాటి రామారావు,ఆవుల కిరణ్, తుమ్మల శ్రీనివాసరావు అంగడాల భాస్కరరావు, జవ్వాది రాకేష్, పలిశెట్టి రాజా, బంక మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కందాళ

నేలకొండపల్లి జూన్ 14 ప్రభాతవార్త:



మంగాపురం తండా గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల నాయకుడు భూక్యా సుధాకర్ నాయన మ్మభూక్యా సాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే, అజయ్ తండా గ్రామం కు చెందిన తేజావత్ శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న పాలేరు మాజీ శాసనసభ్యుడు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కందాళ ఉపేందర్ రెడ్డి శనివారం మంగాపురం తండా, అజయ్ తండా గ్రామాల లోని మృతుల ఇళ్ళకు వెళ్ళి మృతుల చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, సంతాపం తెలిపారు. అనంతరం నేలకొండపల్లిలో కొద్ది సేపు ఆయన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, షేక్. హుస్సేన్, మహమ్మద్ వాజిద్, కమదన ప్రవీణ్, భానోత్ శంకర్ , లింగం యలమంద, తెలగొర్ల లింగుస్వామి, మస్తాన్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా బాధితురాలకి రక్తదానం చేసిన కందళ హార్డ్ కోర్ ఫ్యాన్ ఆర్మీ రవి

తిరుమలాయపాలెం, జూన్ 14(ప్రభాతవార్త) :



తల సేమియాతో బాధపడుతున్న యువతికి నేనున్నానంటూ కందాల ఆర్మీ నుంచి కందళ హార్డ్ కోర్ ఫ్యాన్ ముందుకు వచ్చారు. తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన ధరావత్ వెంకన్న కుమార్తె దీపిక చిన్న వయసులోనే తల సేమియా వ్యాధితో బాధపడుతూ ఉండడంతో రక్తదాన శిబిరం రోజున ముజాహిద్పురం శుద్ధ వాగు తండాకు చెందిన కందాల హార్డ్ కోర్ ఫ్యాన్ బానోత్ రవి అతని పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం నగరంలో కమల స్వచ్ఛంద సంస్థ వారి కార్యాలయంలో రక్తదానం చేశారు. గతంలో కూడా ఆయన 56 సార్లు రక్తదానం చేసి 2024 లో రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అందజేసిన రాష్ట్ర గవర్నర్ ఆమోదిత ఉత్తమ రక్తదాత అవార్డుకు ఆర్మీ రవి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రావు చేతుల మీదుగా అందుకున్న విషయం తెలిసిందే.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**-కాటారం డిఎస్పీ సూర్యనారాయణ**

*కాటారం, జూన్ 14, ప్రభాతవార్త*

నకిలీ విత్తనాలు, నిషేధిత పురుగు మందులను దుకాణ యజమానులు విక్రయించినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాటారం డిఎస్పీ సూర్యనారాయణ అన్నారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని రైతులకు నకిలీ విత్తనాలు, నిషేధిత పురుగు మందులను సరఫరా చేసే వారిపై గట్టి నిఘాను ఉంచడం జరిగిందని, కావున అలాంటి నిషేధిత వ్యాపారాలు చేస్తున్న వారిపై పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులు విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు చేసేటప్పుడు పలు జాగ్రత్తలు పాటించి కొనుగోలు చేయాలని డిఎస్పీ సూర్యనారాయణ రైతులకు సూచించారు.




## ప్రజల అభివృద్ధి, సంక్షేమమే బిజెపి ప్రభుత్వ ధ్యేయం

**- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు వెల్లడి**

నేలకొండపల్లి జూన్ 14 ప్రభాతవార్త :



దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి , సంక్షేమమే ధ్యేయంగా కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పని చేస్తున్నదని బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన చెప్పారు. శనివారం నేలకొండపల్లిలోని బిజెపి పార్టీ కార్యాలయం నందు పాలేరు నియోజకవర్గం బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 11 ఏళ్ళ పరిపాలనలో చేసిన వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల బ్రోచర్ లను ఆయన విడుదల చేశారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించారని ఆయన చెప్పారు. బిజెపి ప్రభుత్వ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అమలు చేయలేని హామీలను ప్రజలకు హామీగా చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే పాలన చేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడంలో ఖమ్మం జిల్లా ముఖ్య భూమిక పోషించిందని, కానీ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ జిల్లాని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని ఆయన విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలను బిజెపి పార్టీ సమదృష్టితో చూస్తూ అభివృద్ధి, పథకాలను అందచేస్తున్నదని ఆయన చెప్పారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, పాలేరు నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ నున్న రవికుమార్ , బిజెపి పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజెపి జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, కోటి హనుమంతరావు, భవనాసి దుర్గారావు, షేక్. షరీఫుద్దీన్. మండల నాయకులు ఎలిగేటి గిరి, పాలేరు నియోజకవర్గం లోని వివిధ మండలాల బిజెపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

**- సీపీఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్**

కూసుమంచి, జూన్ 14 (ప్రభాతవార్త) :

కూసుమంచి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) పాలేరు డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఈనెల 16, 17, 18, తేదీలలో సీపీఎం జిల్లా కార్యాలయంలో(సుందరయ్య భవనం) జరగనున్నాయని, శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కూసుమంచి సీపీఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి పార్టీ మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు ప్రతినిధులుగా హాజరు కావాల్సిందిగా కోరారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరై రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# రైతు నేస్తం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, జూన్ 14 – ప్రభాతవార్త:**

ఈ నెల 16 సోమవారం జరుగు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడుతారని, ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. సోమవారం నిర్వహించి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడునున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సోమవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆడియో మరియు వీడియోలో




ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలను పలకాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అవుతున్నదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు.

రైతు వేదికలకు పెద్ద ఎత్తున రైతులు హాజరవుతారు కాబట్టి, రైతు వేదికల వెలుపల ఏబిసిడి డ్రైవ్ పై అవగాహన కల్పించే విధంగా స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమానికి రైతు వేదిక పరిధిలో మునగ సాగు చేపట్టి లబ్ధి చేకూరిన రైతులను ఆహ్వానించి వారి ద్వారా ఇతర రైతులకు మునగ సాగు ద్వారా వచ్చే లాభాలపై అవగాహన కల్పించాలన్నారు.

రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏపీఎంలు కూడా హాజరు కావాలని, దాని ద్వారా వారు మహిళా సమైక్య సభ్యులకు అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ, చేపల పెంపకం తదితర వాటిపై సభ్యులకు అవగాహన కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని కలెక్టర్ సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో దేశం మొత్తం జిల్లా వైపు చూస్తుందని దీనికి సహకరించిన ప్రతి అధికారి, ఉద్యోగస్తులను కలెక్టర్ అభినందించారు. రానున్న వర్షాకాలంలో ఎక్కడైతే వర్షం నీరు నిలుస్తుందో అక్కడ వెంటనే ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.



# సింగరేణి డైరెక్టర్ (పా)గా గౌతమ్ పోట్రు బాధ్యతలు స్వీకరణ

**కొత్తగూడెం, జూన్ 14 – ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ లో డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ (పా) గా నియమితులైన శ్రీ గౌతమ్ పొట్రు శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలను డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె. వెంకటేశ్వర్లు అదనపు బాధ్యతగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్. బలరామ్ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ పొట్రుకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సంస్థ డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్. డి. ఎం. సుభాని మరియు జీఎం మార్కెటింగ్ ఎన్.వి. రాజశేఖర్ రావు తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# విత్తన చట్టం రూపకల్పనకు సలహాలు అందించాలి

**రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి**

**కలెక్టరేట్‌లో విత్తన చట్టం ముసాయిదా బిల్లుపై కమిటీ సమావేశాన్ని నిర్వహించిన చైర్మన్**

**ఖమ్మం, జూన్ 14, ప్రభాత వార్త :**

రైతులకు మేలు చేసే కోణంలో విత్తన చట్టం రూపకల్పనకు సలహాలు అందించాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తన చట్టం ముసాయిదా బిల్లుపై కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఖమ్మం ఉమ్మడి జిల్లా పరిధిలోని వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు, రైతు సంఘాల ప్రతినిధులతో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ నకిలి విత్తనాల కారణంగా రైతులు అనేక నష్టాలు పాలవుతున్నారని, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కలిసి తెలంగాణ రాష్ట్ర పరిధిలో చట్ట ప్రకారం రైతులను ఆదుకునేందుకు విత్తన చట్టం ముసాయిదా బిల్లు తయారు చేసిందని అన్నారు. విత్తన చట్ట ముసాయిదా బిల్లుపై రైతుల అభిప్రాయాలను తెలుసుకొని, ఎటువంటి అంశాలు చేరిస్తే రైతులకు మేలు జరుగుతుందో తెలుసుకునేందుకు ప్రతి ఉమ్మడి జిల్లా పరిధిలో సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పత్తి, మిర్చి సాగు చేసే రైతులు చాలా కాలంగా నష్టపోతున్నారని అన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరగాలనే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. రైతులు లేబుల్ లేని విత్తనాల ప్యాకెట్లు, లూజ్ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయవద్దని అన్నారు. ప్రతి జిల్లాలో రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో పెట్టడం జరిగిందని అన్నారు. రైతులు అధికారులతో సమన్వయం చేసుకొని నకిలీ విత్తనాలు అరికట్టేందుకు కృషి చేయాలని



అన్నారు. రైతు సంక్షేమ కమీషన్ సభ్యులు ఆర్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రైతు తన విత్తనం ఉత్పత్తి చేసుకొని పంటలు పండించేవారని, నేడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. గతంలో ములుగు జిల్లాలో నకిలీ మొక్కజొన్న విత్తనాల ద్వారా 4 వేల ఎకరాలలో పంట నష్టం జరిగితే రైతులకు 4 కోట్ల రూపాయల పరిహారం సంబంధిత కంపెనీ ద్వారా అందించడం జరిగిందని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది జరిగిన రైతు సంక్షేమ కమీషన్ కు ఫిర్యాదు అందిస్తే వారి తరఫున సంపూర్ణ పోరాటం చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో పేదలు తిన్న ఆహారం నేడు ధనవంతులు తింటున్నారని తెలిపారు. వరి పంటతో పాటు పప్పు దినుసులకు కూడా బోనస్ ఇవ్వాలని కోరారు. గత సంవత్సరం 21 వేలు ఉన్న మిర్చి పంట ఈ సంవత్సరం 12 వేలకు పడిపోయిందని, దీని వల్ల రైతులు నష్టపోయారని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది సునీల్ మాట్లాడుతూ,.. విత్తన చట్టం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముసాయిదా బిల్లు తయారు చేసేందుకు కమిటీ ఏర్పాటు చేసిందని అన్నారు. ఒప్పంద వ్యవసాయం పేరిట రకరకాల సాగు జరుగుతోందని అన్నారు. వైరా ప్రాంతానికి చెందిన రైతు బి. రాంబాబు మాట్లాడుతూ విత్తనాలు ఉత్పత్తి చేసే రైతులకు సంబంధిత కంపెనీలు సరిగ్గా చెల్లింపులు చేయడం లేదని, దీనిపట్ల కూడా విత్తన చట్టంలో పరిష్కారం చూపాలని అన్నారు. కంపెనీలు కొంతమంది ఏజెంట్ లకు డబ్బులు పంపితే రైతులకు పంచకుండా ఉంటున్నారని, విత్తనాల కంపెనీ నుంచి నేరుగా రైతులకు చెల్లింపులు వచ్చేలా చూడాలని అన్నారు. మంచుకొండ ప్రాంతానికి చెందిన రైతు సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని విత్తనాల కంపెనీలకు ఆర్ అండ్ డీ సెంటర్ లు ఎక్కడ ఉన్నాయో ఆన్ లైన్ లో వివరాలు అందించాలని, సంబంధిత కంపెనీ విత్తనాలు సరిగ్గా పనిచేయని పక్షంలో కంపెనీ యజమాని, డిస్ట్రిబ్యూటర్ , శాస్త్రవేత్తలపై కేసులు నమోదు చేసేలా చట్టం తయారు చేయాలని అన్నారు. భారతీయ కిసాన్ సంఘ్ ప్రతినిధులు మాట్లాడుతూ కంపెనీలు వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు విత్తనాలు అందిస్తే పారదర్శకంగా ఉంటుందని అన్నారు. విత్తనాల ఉత్పత్తి కోసం రైతుల దగ్గరికి వస్తున్న మధ్య వర్తుల గుర్తింపు కోసం కలెక్టరేట్ లో ప్రత్యేక రిజిస్ట్రేషన్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట ను కూడా విత్తన చట్టం పరిధిలోకి తీసుకు రావాలని అన్నారు. కొణిజెర్ల మండల వ్యవసాయ అధికారి నాగార్జున మాట్లాడుతూ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించేలా చట్టంలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ఒప్పందం లేకుండా మొక్కజొన్న పంట వేయవద్దని ప్రచారం చేసినప్పటికీ కొంత మంది రైతులు నమ్మి పంట సాగు చేశారని అన్నారు. ఖమ్మం డీలర్ల అసోసియేషన్ ప్రతినిధి మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన లైసెన్స్ ఉన్న కంపెనీల నుంచి విత్తనాలు తెచ్చి డీలర్లు అమ్ముకుంటున్నా రని, అవి సరిగ్గా పనిచేయని పక్షంలో డీలర్ల పాత్ర ఏం ఉంటుందని, లైసెన్సింగ్ విధానం సరిగ్గా లేదని అన్నారు. కంపెనీ నుంచి కాకుండా బయట నుంచి ఎక్కడైనా విత్తనాలు కొనుగోలు చేసి రైతులకు అమ్మితే అప్పుడు డీలర్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ బీన, ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యవసాయ అధికారి వి. బాబు రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : ఏన్కూర్, ఖమ్మం అర్బన్, కల్లూరు రూరల్

భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ, టేకులపల్లి, ఇల్లందు రూరల్, సుజాతనగర్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364